

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 177 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 24, మే 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# కాలంతో గాయం" చేయిస్తున్నారు"

## ఆస్తుల సంపాదన" మోజులో" అప్పులు చేస్తున్నారు



హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

చత్తీస్గడ్ బిజాపూర్ బిజెపి ఎమ్మెల్యే బనస గౌడ్ పాటిల్ మాట్లాడిన మాటలను ఒక్కసారిగా జ్ఞాపకం చేసుకోవాలని తనను ఒకవేళ బిజెపి పార్టీ నుండి బహిష్కరిస్తే కరోనా సమయంలో 40 వేల కోట్లు దోచుకున్న వారి పేర్లను బయట పెడతానని బహిరంగంగా మాట్లాడిన మాటలు దేశంలో కలకలం రేపుతున్నాయని డాక్టర్ బరిగెల శివ బహిరంగంగా హెచ్చరించారు. దీన్నిబట్టి చూస్తే కరోనా సమయంలో దేశవ్యాప్తంగా ఎన్ని లక్షల కోట్ల వ్యాపారాలు జరిగాయో అర్ధమయిపోతుందన్నారు. కరోనా భారీ నుండి ప్రజలను కాపాడుతున్నామంటూ లక్షల కోట్ల అప్పులు చేసి పారిశ్రామికవేత్తలకు, వ్యాపారస్తులకు,కార్పొరేట్

- మిగతా 2లో..






డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

- సామాన్యులపై విషప్రయోగాలను కురిపిస్తున్న ప్రభుత్వాలు
- కాల పరిస్థితిలేమో గాని కరోనాను మళ్ళీ తెస్తున్నారు
- ప్రజాధనాన్ని సప్రయోజనాల కన్నా వృధాతనానికి ఎక్కువగా ఖర్చు చేస్తున్నారు
- ప్రజలకేమో కరోనా విపత్తు నాయకులకేమో ఆస్తుల సంపాదన సౌలభ్యం
- సొమ్ము ప్రజలది సోకు నాయకులకులది ఇంతటి దారుణం ఎప్పుడూ చూసుండము
- ప్రజా ఆశీర్వాదాలను పొందుతున్న నాయకులను నేటి దినాల్లో చూడ సాధ్యమేనా
- మురిపించి, మెరిపించి, మైమరపిస్తున్నారే తప్ప ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదు
- దేశంలో బతకాలంటేనే దీనమైన పరిస్థితులు ఎదుర్కోవాల్సిందేనా!
- దేశం సిగ్గుతో తలదించుకునే పరిస్థితులను తెప్పిస్తున్నారు : డాక్టర్ బరిగెల శివ




## కవిత లేఖపై స్పందించాల్సిన అసవరం లేదు

డాడీ..డాటర్ వ్యవహారంతో మాకేం పని

కుటుంబ పార్టీలతో దేశానికి నష్టం : కిషన్ రెడ్డి



2



## ఎన్నికలప్పుడే రాజకీయాలు.. అందరినీ కలుపుకుని పోతా

- రాష్ట్రాభివృద్ధి కోసం ప్రధానిని కలుస్తూనే ఉంటా
- కెసిఆర్ తన 40 ఏళ్ల అనుభవాన్ని అభివృద్ధికి కేటాయించాలి
- నిమ్జ్ భూ బాధితులకు న్యాయం చేస్తాం
- వారికి పరిహారం న్యాయయం చేసే బాధ్యత జగ్గారెడ్డిదే
- జహీరాబాద్ పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి

3



## మిస్ వరల్డ్ పోటీల్లో హెడ్ టు హెడ్ ఛాలెంజ్

సామాజిక సమస్యలపై స్పందించిన అదాల భామలు

## బెంగుళూరులోనూ.. కరోనా కలకలం

### తొమ్మిదేళ్ల చిన్నారికి కోవిడ్-19 పాజిటివ్ నిర్ధారణ

బెంగళూరు,మే 23(జై భీమ్ న్యూస్):

కర్నాటక రాజధాని బెంగళూరులో ఓ తొమ్మిదేళ్ల చిన్నారికి కోవిడ్-19 పాజిటివ్ నిర్ధారణ అయిందని ఆరోగ్య శాఖ అధికారులు శుక్రవారం తెలిపారు. ఆ చిన్నారికి మే 22న ర్యాపిడ్ యాంటీజెన్ టెస్ట్(ఆర్ఎటి) చేయగా పాజిటివ్ అని తేలిందని ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి హర్ష్ గుప్తా వెల్లడించారు. 'రోగిని బెంగళూరులోని కలాసిపాల్యలోని వాణి విలాస్ హాస్పిటల్‌లో చేర్చాం. ప్రస్తుతం ఆ చిన్నారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని ఆయన పేర్కొన్నారు. బెంగళూరు రూరల్ జిల్లాలోని హోస్‌కోటెకు చెందింది ఆ చిన్నారి అని ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి. కర్నాటకలో 16 కోవిడ్-19 యాక్టివ్ కేసులు ఉన్నట్లు కర్నాటక ఆరోగ్య శాఖ మంత్రి దినేశ్ గుండు రావు మే 21న ధృవీకరించారు. కాగా ఇండియాలో మే 19 నాటికి మొత్తం 257 కోవిడ్19 యాక్టివ్ కేసులు ఉన్నట్లు తేలింది.

## కవిత లేఖను లీక్ చేసింది ఎవరు..?

బీఆర్ఎస్ వర్గాల్లో ఆసక్తికర చర్చ

హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)

కవిత రాసినట్లుగా పేర్కొంటున్న లేఖలో కేసీఆర్ కు ఆమె పలు ప్రశ్నలు సంధించారు. అంతేకాక.. ఈ లేఖలో పాజిటివ్, నెగిటివ్ ఫీడ్ బ్యాక్ పేరిట అంశాల వారీగా పేర్కొన్నారు. తెలంగాణ రాజకీయాల్లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లేఖ సంచలనంగా మారింది. గత నెల 27న హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ జరిగింది. ఈ సభలో ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా విమర్శలు చేశారు. అయితే, ఈ సభ తరువాత పార్టీ అధినేతకు ఆయన కుమార్తె, ఎమ్మెల్సీ కవిత ఆరు పేజీల లేఖను రాసినట్లుగా ఒక లేఖ గురువారం బయటకు వచ్చింది. ఈ లేఖపై బీఆర్ఎస్ నేతలు, పార్టీ కార్యాలయం, కవిత కార్యాలయ వర్గాలు గానీ స్పందించలేదు. దీంతో ఈ లేఖపై బీఆర్ఎస్ వర్గాలు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. కవిత రాసినట్లుగా పేర్కొంటున్న లేఖలో కేసీఆర్ కు ఆమె పలు ప్రశ్నలు సంధించారు. అంతేకాక.. ఈ లేఖలో పాజిటివ్, నెగిటివ్ ఫీడ్ బ్యాక్ పేరిట అంశాల వారీగా పేర్కొన్నారు. ప్రధానంగా ఆవిర్భావ సభలో బీజేపీ గురించి కేసీఆర్ తక్కువగా మాట్లాడటంతో భవిష్యత్తులో ఆ పార్టీతో బీఆర్ఎస్ పరిస్థితి ఎలా ఉండబోతుందో అని అభిప్రాయం.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# కాలంతో 'గాయం' చేయిస్తున్నారు

మొదటి పేజీ తరువాయి

వైద్య సంస్థలకు దోచిపెట్టడమే కాకుండా నాయకుల ఆస్తులు విపరీతంగా పెంచుకున్నారన్నారు.గడచిన కరోనా సమయంలో ప్రజలు ప్రపంచ దేశాల్లోనే ఎక్కడ లేని విధంగా క్లిష్టమైన, కష్టమైన,ఆర్థికపరమైన,ప్రాణ నష్టమైన ,పరిస్థితులను దేశంలో ఎదుర్కొన్నారని వివరించారు. నాటి పరిస్థితులను ఒక్కసారి జ్ఞాపకం చేసుకోగా దేశ ప్రజలకు ఎక్కడలేని నమ్మకద్రోహం జరిగిందన్నారు. ప్రభుత్వాలను నమ్మిన ప్రజలను సర్వనాశనం చేయడం కోసం కరోనా వ్యాప్తిని కాలాలకు అనుగుణంగా సృష్టించి నాయకులు కార్పోరేట్ వైద్య సంస్థలతో వ్యాపారాలు చేసి ప్రజలను దోచుకున్నారని గంటాపదంగా చెప్పారు. దేశ ప్రజలను ఎన్నికల సమయంలో వాడుకోవడం ఎన్నికలు అయిపోయాక జాడిచ్చితండడం కేంద్ర ప్రభుత్వానికి అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలకు అలవాటుగా మారిపోయిందన్నారు. నాయకులను ఎన్నుకోవడంలో ప్రజలు చూపిస్తున్న మంచితనమే ప్రజలను అంతం చేస్తుందని పేర్కొన్నారు. కరోనా సృష్టించిన ప్రళయతాండవాన్ని దేశ ప్రజలు గమనించే లోపే లక్షలాది మంది ప్రాణాలను పోగొట్టు కోవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. ఎన్నికల సమయాల్లో ఏర్పడని కరోనా రాజకీయ నాయకుల అవసరాల కోసం మాత్రం బడే గమ్మత్తుగా పుట్టుకొస్తుందన్నారు. దానికి తోడు పనికిమాలిన సోషల్ మీడియా అవసరాల కోసం ప్రభుత్వాల కొమ్ముకాస్తున్న అనుబంధ పత్రికలు కరోనా మల్లోచిందంటూ ప్రజలను భయాందోళనలోనికి నెట్టివేస్తున్నారు. కరోనా సమయంలో దేశ ప్రజల జీవనస్థితి మైనస్ 100 శాతానికి పడిపోయిందన్నారు. అయినప్పటికీ ఆస్తుల సంపాదనలో మాత్రం దేశస్థాయి కుబేరులు రాష్ట్రస్థాయి కుబేరులు వేలకోట్ల రూపాయలు వందల కోట్ల రూపాయలు లక్షల కోట్ల రూపాయలను వ్యాపారాల రూపంలో పోగు చేసుకోగలిగారన్నారు. ధనవంతులకు లేని కరోనా ఆంక్షలు పేద ప్రజలకు మాత్రమే వర్తింపజేయడంలో ప్రభుత్వాలు వేషరతుగా సఫలీకృతమైనాయన్నారు. దేశ ప్రజలు మోసగాళ్ల వెనుకబడి పిచ్చోళ్ళలా వెంబడిస్తున్నారన్నారు. ఏ నాయకుడైనా పదవి ఉన్నంతకాలమే పరపతి తర్వాత శూన్యం అన్న సంగతిని ప్రజలు ఇప్పటికీ గమనించలేకపోతున్నారన్నారు. సమయం చాలా విలువైనదని అది పోతే మళ్ళీ తిరిగి రాదన్న సంగతిని ఇటు నాయకులు అటు ప్రజలు గుర్తెరుగకపోవడం భరించరాని మోసమన్నారు. దేశంలో ప్రజాసేవ చేసే నాయకుల కన్నా ప్రజాసేవలో నటిస్తూ ప్రజలను మోసం చేస్తున్న నాయకులే ఎక్కువైపోతున్నారన్నారు. సభ్య సమాజాన్ని శాసిస్తున్న శాడిస్ట్ గాళ్లను దేశ ప్రజలు ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. సామాన్య ప్రజల జీవితాలు ఇంకెప్పుడు బాగుపడ గలవంటూ ప్రజల తరపున ప్రభుత్వాలను నిలదీశారు. ఆస్తుల సంపాదన మోజులో పడి ప్రజాసేవను విస్మరిస్తున్న నాయకులకు కాలం తగిన బుద్ధి చెబుతుందని హితవు పలికారు. కాలాన్ని నమ్ముకున్న బహుజనులు రాజ్యాధికారాన్ని సాధించుటలో అగ్రవర్ణాలతో పోటీ పడలేక అధికార పార్టీ నాయకుల చేతుల్లో బందీలుగా, కీలుబొమ్మలుగా తయారయ్యారన్నారు. ఏండ్ల కొద్ది పోరాటాలకే పరిమితం అవుతూ తరాలను తాకట్టు పెడుతున్నారే తప్ప పోరాటాలతో సాధించుకున్న ఫలితాలను బహుజనులు అందుకోలేకపోతున్నారన్నారు. దేశంలో జరుగుతున్న మతవిద్వేషాల దాడులను సూక్ష్మంగా పసిగడుతుంటే నెమ్మది నెమ్మదిగా కరోనాను మళ్ళీ సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. గడచిన మూడు ఏళ్లలో ఎక్కడ కనిపించని కరోనా సడన్గా పుట్టుకొస్తుండడం వెనకాల ముమ్మాటికి ప్రభుత్వాల కుట్ర దాగుందని దానిని పసిగడుతూ దేశ ప్రజలు వీలైనంత త్వరగా మేలుకోవాలన్నారు. దేశంలో ఎక్కడ చూసినా ప్రభుత్వాలకు నచ్చిన వ్యవస్థలపై వర్తింపజేయని కరోనా కేవలం క్రైస్తవ ముస్లిం కులస్తులపై మాత్రమే రుద్దుతూ విద్వాంసాలను సృష్టించే విధంగా బలవంత ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. అందులో భాగంగానే రాజమండ్రిలో మాజీ ఎంపీ హర్ష కుమార్ ఆధ్వర్యంలో తలపెట్టబడుతున్న పాస్టర్ ప్రవీణ్ పగడాల సంస్మరణ బహిరంగ సభకు అనుమతులు కేటాయించకుండా సభ కోసం భూములు ఇచ్చిన రైతులను పోలీసు అధికారులచే బెదిరింపు చేసిన ప్రభుత్వం చివరిగా సభను విచ్ఛిన్నం చేయుటకు ఎటు తోచక దేశంలో మొట్టమొదటిసారిగా కరోనా ఏర్పడిందంటూ ప్రభుత్వమే అధికారికంగా బహిరంగ ప్రకటన చేయడం ఎంతటి దుర్మార్గమన్నారు. చేతగాని ప్రభుత్వాలు చేసే పనులు ఇవేనంటూ వీటన్నిటిని ప్రజలు క్షేత్రస్థాయిలో తిప్పికొట్టాలన్నారు. అప్పటికే కేంద్ర మైనారిటీ కమిషన్ ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీ చివాట్లు పెడుతూ ప్రవీణ్ పగడాల హత్యకు సంబంధించిన కేసు పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి మొట్టికాయలు వేసింది అన్నారు. దేశంలో జ్ఞానవంతులు జీవించడానికి చోటు లేని విధంగా ప్రభుత్వాలు ఆడుతున్న డ్రామాలను ప్రజలు ఎప్పటికప్పుడు గుర్తించాలన్నారు. కరోనా పేరు చెప్పి మల్లొక దఫా అక్రమంగా దోచుకోవడం కోసం ప్రభుత్వాలు ఆడుతున్న కుట్రలు పేద ప్రజల జీవితంపై తీవ్రమైన నష్టం జరిగించబోతుందని దానిని కావలసినంత త్వరగా విరమించుకోవడంతో పాటు వాటి ప్రభావాలను ప్రభుత్వాలు అదుపు చేయుట కొరకు తగిన చర్యలు చేపడుతూ ప్రజలకు అండగా నిలవాలన్నారు. ఏ రాష్ట్రంలో చూసిడా ప్రజా వ్యతిరేక విధానాలే ఎక్కువగా కొనసాగుతున్నాయని వాటి వల్ల నాయకులకు మాత్రమే మేలు జరిగించబడుతూ ప్రజలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందన్నారు. ప్రజాధనాన్ని పతాక స్థాయిలో దుర్వినియోగపరుస్తున్న నాయకుల పట్ల ప్రజలు జాగ్రత్త పడాలన్నారు. ప్రజల దయతో గెలిచి ప్రజలనే విస్మరిస్తుండడం నాయకులకు కొత్తేమి కాకపోయినప్పటికిని నేటి దినాల్లో మాత్రం అలాంటి దుస్థితులు ఎక్కువైపోయాయన్నారు. ఒకవైపు నకిలీ మందులు మరోవైపు నకిలీ కరోనా ఇదిగో మొట్టమొదటి "కేస్" అంటూ మళ్లీ మొదటికి వచ్చారన్నారు. ప్రజాధనాన్ని స్వప్రయోజనాల కన్నా వృధాతనానికి ఎక్కువగా ఖర్చు చేస్తున్నారని పతాక స్థాయిలో విమర్శించారు. నాయకులనేవాళ్లు ఇంటిల్లిపాది ప్రజాసేవ కోసం త్యాగం చేసుకున్నామని వందల కోట్లు వృధా చేస్తూ గాలి మోటార్లలో తిరుగుతూ ప్రజాసేవ చేస్తున్నామంటుండడం ప్రస్తుత దినాల్లో ఎక్కడా చూసి ఉండమన్నారు. ముఖ్యమంత్రులు, ప్రధాన మంత్రులు,కేంద్ర మంత్రులు మినహా సామాన్య నాయకులు,సాధారణ మంత్రులు, కూడా విమానాలను వాడుతూ ప్రభుత్వ సొమ్మును ప్రజాధనాన్ని వృధాపరుస్తుండడం సిగ్గుచేటన్నారు. దానిని ఖండిస్తున్న సందర్భాల్లో కచ్చితంగా తిరుగుతామంటూ మొండి వైఖరి ప్రదర్శిస్తున్న నాయకులను ప్రజలు గమనిస్తున్నారన్న సంగతిని మర్చిపోవద్దన్నారు. ప్రజా వ్యతిరేక చర్యలు చేపడుతున్న నాయకుల పట్ల ప్రజలు కర్రలు కాల్చి వాతలు పెట్టే రోజు దగ్గర్లోనే ఉన్నది గుర్తుంచుకోండి అంటూ హెచ్చరించారు. సొమ్ము ప్రజలది సోకు నాయకులది గింతటి దారుణాలు ఎప్పుడు చూసి ఉండమని నాయకుల తీరు పట్ల ప్రజలు చీదరిస్తున్నారన్నారు. ప్రజా ఆశీర్వాదాలను పొందుకుంటున్న నాయకులు ఎవరో ప్రభుత్వాలు లెక్కలు వేసుకోవాల్సిన అవసరాలు ఏర్పడుతున్నాయన్నారు. ప్రజలకు మేలు చేస్తున్నామని చెప్పి దారుణాలకు ఒడిగడుతుండడం ప్రజలు దానిని గమనిస్తున్నారని గుర్తెరుగకపోవడం నాయకుల రుబాబుకు నాంది అన్నారు. ప్రజా వ్యతిరేకతను కూడా ప్రజాసేవగా భావిస్తున్న ప్రభుత్వాలను మొదటిసారిగా చూస్తున్నామన్నారు. మొద్దు బారిన నాయకులకు ప్రజలను మోసగించడం తప్ప చేయగలిగింది ఏమీ లేదన్నారు. విలువైన ప్రజాధనాన్ని అక్రమార్గాన దోచుకోవడమే ప్రభుత్వాల పాలనా అంటూ ప్రశ్నించారు. దేశం నలుమూలల పెరిగిపోతున్న ఆకలికేకలకు కారకులు ఎవరు అంటూ సూటిగా అడిగారు. హిందూ దేవాలయాలు, క్రైస్తవ సంఘాలు, ముస్లిం మసీదుల,ముందుఅన్ని ప్రధాన ప్రతి ప్రాంతాలలో ఇలా చెప్పుకుంటూ పోతే దేశంలో ఎక్కడా చూసిన భిక్షాటన చేసుకునే పేదవాళ్లు కోట్లలో పెరిగిపోతున్నారని వారికి మేలు చేసే బాధ్యత ఎవరిదంటూ అడిగారు. సంవత్సరాలు గడుస్తున్న పేదోని బతుకు మారకపోవడానికి కారణం ప్రభుత్వాల పనితీరేనన్నారు. ప్రస్తుత దినాల్లో ఆదర్శవంతమైన పాలన, ఆదర్శవంతమైన నాయకులు,ఆదర్శవంతమైన అధికారులు అని చెప్పుకునే అవకాశం లేకుండా పోయిందని ఛాన్స్ దొరికితే సంపాదించుకోవడమే తప్ప సేవ చేసే యోచనలో ఎవరూ లేరన్నారు. చిట్టచివరకు మనుషులను నమ్మించి మోసగిస్తున్న మానవ "జన్మ"ను చూసి ప్రకృతి కూడా చీదరించుకుంటుందన్నారు. ప్రజల కోసం కష్టపడి పనిచేసి ప్రజల మేలు పొందుకోవాలంటూ ప్రభుత్వాలను నాయకులను మేల్కొల్పారు. ప్రజాసేవ కోసం పరితపిస్తూ ప్రజలకు మేలు చేస్తున్న నాయకులను ఎప్పటికప్పుడు గౌరవించుకుంటామన్నారు. ప్రజలను మోసం చేయడం గొప్పతనం అనుకుంటే మనము మోసపోగలం జాగ్రత్త అంటూ హెచ్చరించారు. జై భీమ్ నినాదానికి ఉన్న విలువ దేశంలో ఎక్కడ లేదన్నారు. ప్రజాసేవ కోసం ప్రజల రక్షణ కోసం ప్రజల బాగు కోసం కేంద్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలతో మొండి వైఖరిని ఎప్పటికప్పుడు ఖండిస్తూ పోరాటాన్ని కొనసాగిస్తున్న జై భీమ్ పక్షాన ప్రజలు నిలువాలని కోరినారు. ప్రజలు జై భీమ్ సంస్థకు అండగా నిలిస్తే ప్రజా వ్యతిరేకతను కొనసాగిస్తున్న ఎంతటి ప్రభుత్వాలనైన ఎదిరించి తీరుతానన్నారు. దోపుడు సొమ్ముకు అలవాటు పడుతున్నవాళ్లపై దృష్టి పెట్టని ఈడీ, ఐటీ, సిఐడి, సిబిఐ, వ్యవస్థలు సామాన్య ప్రజల జీవితాలను శాసిస్తున్న శాడిస్ట్ నాయకులను మాత్రం మెచ్చుకుంటూ వెంబడిస్తున్నారన్నారు. ఇలాంటి క్లిష్ట సమయంలో కులాలకుతీతంగా మతాలకతీతంగా జాతులకు అతీతంగా రాజకీయ పార్టీలకు అతీతంగా యువత దేశ రక్షణ కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ప్రజలను విచ్ఛిన్నం చేస్తూ పాలిస్తున్న ప్రభుత్వాలను ఎదురు దెబ్బ కొట్టే విధంగా ప్రజలంతా ఐకమత్యంతో ముందుకు సాగాలన్నారు. కలిసి రండి కలిసికట్టుగా పోరాడుతూ మన హక్కులను మనం సాధించుకుందాం అంటూ జై భీమ్ నినాదంతో ధైర్యాన్నిచ్చారు.

## పిల్లాడిని అడ్డు తొలగించుకునే కుట్ర

**బావిలో పడేసి చంపేసిన తల్లి రాక్షసి**

**సిద్ధిపేట,మే 23(జై భీమ్ న్యూస్) :**

అమ్మ ప్రేమను పంచాల్సన ఓ తల్లి కన్న బిడ్డను హత్య చేసిన ఘటన కలకలం రేపింది. 80 రోజుల పసికందును బావిలో పడేసి చంపేసింది. ఈ ఘటన దుబ్బాక మండలం అప్పనపల్లి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. మృతదేహాన్ని పోలీసులు గురువారం వెలికి తీశారు. గుర్తు తెలియని వ్యక్తులు తన కొడుకును అపహరించారని ఆ తల్లి కథ అల్లింది. పోలీసులను సైతం తప్పుదోవ పట్టించింది. చివరికి పోలీసుల ఎదుట తానే హత్య చేసినట్లు– ఒప్పుకుంది. దుబ్బాక సీఐ పాలెపు శ్రీనివాస్ వివరాల ప్రకారం.. సిద్ధిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామానికి చెందిన రామగళ్ళ శ్రీమాన్, నంగునూరు మండలం నర్మెట్టకు చెందిన కవితకు మూడేళ్ల కిందట ప్రేమ వివాహం జరిగింది. వీరు పుల్లూరులోనే నివాసం ఉంటున్నారు. శ్రీమాన్ ఇటీవల రెండు చోరీ కేసుల్లో జైలుకు వెళ్లి రావడంతో గ్రామంలో పరువు పోయిందని, అతని అమ్మమ్మ ఊరైన అప్పనపల్లిలో గత రెండు నెలల నుంచి ఉంటున్నారు. ఎంతో ప్రేమించి పెళ్లి చేసుకున్న భర్త వేధింపులకు గురి చేస్తుండటంతో కవిత భర్తతో విడిపోవడానికి సిద్ధపడింది. ఈ క్రమంలో అడ్డుగా ఉన్న పసికందును బుధవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో తీసుకెళ్లి గ్రామశివారులో ఉన్న పాడుబడిన వ్యవసాయ బావిలో విసిరేసి వెళ్లిపోయింది. తన దగ్గర నుంచి ఇద్దరు ముసుగు వేసుకొని వచ్చిన దుండగులు బాబును ఎత్తుకెళ్లారని చెప్పి, అందరిని తప్పుదోవ పట్టిస్తూ కిడ్నాప్ జరిగినట్టుగా పోలీసులకు ఫిర్యాదు చేసింది. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. చివరికి తల్లే హత్య చేసినట్లు– గుర్తించారు.

## భారతీయ కళలకు అంతర్జాతీయ గుర్తింపు

**నీతా ముఖేష్ అంబానీ కల్చరల్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రదర్శనలు**

**ముంబై,మే 23(జై భీమ్ న్యూస్):**

న్యూయార్క్ నగరంలో 'నీతా ముఖేష్ అంబానీ కల్చరల్ సెంటర్ ఇండియా వీకెండ్' కార్యక్రమాన్ని జరపనున్నట్లు రిలయన్స్ అధినేత ఆర్యనీతా అంబానీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 12 నుంచి 14 వరకూ నిర్వహించనున్నారు. భారతీయ కళలను పరిక్షించడానికి రిలయన్స్ సంస్థ అధ్యక్షుడు ముఖేష్ అంబానీ సతీమణి నీతా అంబానీ నీతా ముఖేష్ అంబానీ కల్చరల్ సెంటర్ ను 2023 మార్చి 31న ఏర్పాటు చేశారు. తాజాగా ఈ సంస్థ కీలక ప్రకటన చేసింది. లింకన్ సెంటర్ ఫర్ ది పెర్ఫార్మింగ్ ఆర్ట్స్‌లో నిర్వహించే ఈ కార్యక్రమంలో సంగీతం, థియేటర్, ఫ్యాషన్, పంటకాలతో వివిధ భారతీయ కళారూపాలను ప్రపంచ వేదికపై ప్రదర్శించనున్నారు. ఈ ఇండియా వీకెండ్ మొదటి ఎడిషన్‌తో అంతర్జాతీయంగా ఓ మైలురాయి అరంగేట్రం చేయనుంది. మూడు రోజుల ఈ వేడుకలో 'ది గ్రేట్ ఇండియన్ మ్యూజికల్ : సివిలైజేషన్ టు– నేషన్' ముఖ్యమైనది. ఇది భారతదేశంలోనే అతిపెద్ద థియేట్రికల్ ప్రొడక్షన్. ఇందులో దాదాపు 100 మందికి పైగా కళాకారులు ప్రదర్శన ఇవ్వనున్నారు. వీరిలో టోనీ, ఎమ్మీ అవార్డులు అందుకున్న వాళ్లు కూడా ఉన్నారు. ఈ కార్యక్రమం గురించి నీతా అంబానీ మాట్లాడుతూ.. భారతదేశపు అత్యుత్తమ కళలను ప్రపంచానికి ప్రదర్శించడమే ఎన్ఎంఎసిసి ప్రధాన లక్ష్యమని అన్నారు. న్యూయార్క్‌లో జరిగే ఈ మూడు రోజుల వేడుక తమ ప్రయాణంలో మొదటి అడుగు అవుతుందని పేర్కొన్నారు. ప్రతిష్టాత్మక లింకన్ సెంటర్‌లో ఈ కార్యక్రమం జరగడం.. అందులో మన గొప్ప సంస్కృతిని పంచుకోవడానికి ఉత్సాహంగా ఉందని అన్నారు.

## చిప్స్ దొంగతనం పేరుతో బాలుడికి చివాట్లు

**తట్టుకోలేక ఆత్మహత్యచేసుకున్న బాలుడు**

**కోల్‌కతా,మే 23(జై భీమ్ న్యూస్): ?**

చేయని దొంగతనానికి తనను తిట్టడమే గాకుండా, చెంప వాయించడంతో తట్టుకోలేని పన్నెండేళ్ల బాలుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విషాద సంఘటన కోల్‌కతా లోని పశ్చిమ మేదినీపూర్ జిల్లాలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బజార్ ప్రాంతానికి చెందిన కృష్ణేందు దాస్ (12) చిప్స్ కొనుక్కోడానికి అదే ప్రాంతం లోని శుభాంకర్ దీక్షిత్ అనే వ్యక్తి దుకాణానికి వెళ్లాడు. ఆ సమయంలో దుకాణదారుడు లేకపోవడంతో అక్కడే ఉన్న ఓ ప్యాకెట్ తీసుకుని వచ్చాడు. బాలుడు చిప్స్ పాకెట్ పట్టుకొని వెళ్తుండడం గమనించిన దుకాణదారుడు బాలుడి వెంటపడి పట్టుకున్నాడు. అందరి ముందు చెంపదెబ్బ కొట్టి దుకాణం నుంచి చిప్స్ దొంగిలించాడని అందరికీ చూపిస్తూ రోడ్డు పైనే బాలుడితో గుంజీలు తీయించాడు. తాను మళ్లీ డబ్బులు ఇద్దామని అనుకొనే పాకెట్ తీసుకున్నానని చెప్పినప్పటికీ వినకుండా బాలుడి తల్లిని కూడా రోడ్డు పైకి పిలిపించి జరిగిన విషయం చెప్పాడు. దీంతో కోపంతో ఆమె కూడా బాలుడిని చెంపదెబ్బ కొట్టింది. తల్లితోపాటు– ఇంటికి తిరిగొచ్చిన బాలుడు మరో గది లోకి వెళ్లి తలుపు వేసుకున్నాడు. ఎన్నిసార్లు పిలిచినా బాలుడు తలుపు తీయక పోవడంతో అతడి తల్లి, పక్కింటి వారి సహాయంతో తలుపు పగులగొట్టి చూడగా, అప్పటికే అతడు స్పృహ తప్పి పడి ఉన్నాడని, నోటి నుంచి నురగ కారుతుండడంతో ఆస్పత్రికి తరలించారని పోలీసులు పేర్కొన్నారు. చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందాడు.

## మిస్ వరల్డ్ పోటీల్లో హెడ్ టు హెడ్ ఛాలెంజ్

**సామాజిక సమస్యలపై స్పందించిన అదాల భామలు**




**హైదరాబాద్,మే23(జై భీమ్ న్యూస్):**

72వ మిస్ వరల్డ్ పోటీల్లో కీలక భాగమైన హెడ్ టు హెడ్ ఛాలెంజ్ ఫైనల్ హైదరాబాద్‌లోని హోటల్ ట్రైడెంట్‌లో అట్టహాసంగా జరిగింది. ఆఫ్రికా, ఆసియా, ఓషియానియా, అమెరికా, కరేబియన్ నుంచి ఐదుగురు చొప్పున మొత్తం ఇరవై మంది అందగత్తెలు సామాజిక సమస్యలపై తమదైన శైలిలో స్పందించారు. తమ వాక్చాతుర్యంతో అందరినీ ఆకట్టు–కున్నారు. ఇక, ఈ పోటీ–ల్లో గెలిచిన వారిని కాంటినెంట్ టాప్ 10కి ఎంపిక చేశారు. బ్రెజిల్, సురినామ్, కేమెన్ ఐలాండ్స్, గయానా, ట్రినిడాడ్ , టొబాగో నుంచి వచ్చిన పోటీ–దారులకు.. 'హైదరాబాద్‌కు వచ్చిన తర్వాత తెలంగాణలో మహిళల భద్రత, సాధికారతపై ప్రపంచానికి మీరు ఏ సందేశాన్ని ఇస్తారు..' అనే ప్రశ్న అడిగారు. ఇందుకు మిస్ గయానా సమాధానం ఇస్తూ.. 'మహిళలు ఎక్కడి–కై–నా వెళ్ళగలరు. భద్రత అనేది హక్కు. మహిళలు స్వేచ్ఛగా జీవించడానికి తెలంగాణ అనువైన ప్రదేశం' అని ప్రశంసించారు. కాంటినెంట్ తుది రౌండ్ విజేతగా నిలిచిన మిస్ ట్రినిడాడ్ ,టొబాగో మాట్లాడుతూ.. 'ప్రగతి, సాధికారత ఒకటే. ఈ రెండిటిపై తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటు–న్న చర్యలు అభినందనీయం. సగం జనాభా వెనుకబడి ఉంటే విజయం సాధించలేము. మరీ ముఖ్యంగా మహిళలను ముందుకు నడిపిస్తున్న తెలంగాణకు ధన్యవాదాలు' అని ఆమె అన్నారు. అందగత్తెలు మహిళా సాధికారత విషయంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్ని ప్రశంసించారు.

## కవిత లేఖపై స్పందించాల్సిన అసవరం లేదు

**డాడీ..డాటర్ వ్యవహారంతో మాకేం పని**

**కుటుంబ పార్టీలతో దేశానికి నష్టం: కిషన్ రెడ్డి**

**హైదరాబాద్,మే 23(జై భీమ్ న్యూస్):**

కెసిఆర్‌కు ఎమ్మెల్సీ కవిత రాసిన లేఖ పూర్తి అంతర్గత విషయం అని.. దానికి అంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఓ మునిగిపోతున్న నావ అని అన్న ఆయన.. అలాంటి పార్టీలో ఇలాంటి ఘటనలు జరగడం మామూలే అని పేర్కొన్నారు. డాడీ–డాటర్ ఉత్తరం ఓ డ్రామా అని ఎద్దేవా చేశారు. కవిత ఎందుకు ఉత్తరం రాశారు తనకు తెలియదని.. కానీ, కెసిఆర్, కవితల మధ్య మాటలు లేవని ఉత్తరం ద్వారా తెలిసిందని పేర్కొన్నారు. కుటుంబ పార్టీలు దేశానికి ప్రమాదకరమని అన్నారు. కెసిఆర్ సొంతపార్టీ ఎమ్మెల్యేలనే దగ్గరకు రానివ్వరని కిషన్ రెడ్డి తెలిపారు. 14 ఏళ్లు ఎమ్మెల్యేగా ఉన్న తనకే అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని పేర్కొన్నారు. కేంద్రమంత్రి అయ్యాక కూడా కెసిఆర్ అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని మండిపడ్డారు. పార్టీ కేడర్‌ను కెసిఆర్ కలవట్లేదని స్వయంగా కవిత తనతో చెప్పిందని, బిఆర్ఎస్ పార్టీ డాడీ, డాటర్, సన్, సన్–ఇన్ లా.. పార్టీ అని విమర్శించారు.ఇకపోతే సైనికులను కించపరిచేలా సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడటం సరికాదని, దేశం ప్రశాంతంగా ఉందంటే సైనికులే కారణమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..2018 ఎన్నికలప్పుడే బిఆర్ఎస్ పొత్తు అంటే వ్యతిరేకించామని, రాజకీయంగా మమ్మల్ని తిట్టండి, సైనికులను కాదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సర్జికల్ స్ట్రైక్ పై మాజీ సిఎం కెసిఆర్, కవిత ఆధారాలు అడిగారని అదే తరహాలో ఇప్పుడు రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాతున్నారని కిషన్ రెడ్డి మండిపడ్డారు. బీజేపీ అధికారంలోకి వస్తే మేడిగడ్డపై సీబీఐ విచారణ చేయిస్తామని తమ మేనిఫెస్టోలో పెట్టామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గుర్తు చేశారు. బీటలు వారుతున్న పరిస్థితిలో కాంగ్రెస్ కు తెలివి వచ్చిందని.. సీబీఐ విచారణకు ఇవ్వాలని రాష్ట్ర అధ్యక్షుడుగా తాను డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. కుటుంబ పార్టీలు ప్రజల కొంపలు ముంచుతాయన్నారు. ఆ ఉత్తరం ఓ డ్రామా.. డాడీ డాటర్‌ల మధ్య మాటలు లేవని ఇప్పుడే తెలిసిందన్నారు. ఆ పార్టీ గురుంచి పెద్దగా ఆలోచించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఆ పార్టీ కి భవిష్యత్తు లేదని విమర్శించారు. తెలంగాణలో బీజేపీ ప్రత్యామ్నాయం అని ప్రజలు అనుకుంటున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు... రేవంత్ రెడ్డి సర్టిఫికెట్ కోసం తాను పని చేయడం లేదని.. తాను దుప్పటి కప్పుకుని పడుకుంటానని... రేవంత్ రెడ్డి ఏమీ కప్పుకుని పడుకుంటారు... నాకైతే తెలియదని వ్యాఖ్యానించారు. నక్సలైట్ ఎన్‌కౌంటర్లపై కిషన్ రెడ్డి మాట్లాడారు. టెర్రరిస్టు కార్యకలాపాలకు వ్యతిరేకంగా ఉద్యమం చేసిన వ్యక్తిని నేను. నక్సలైట్లతో చాలాసార్లు చర్చలు జరిగాయి. చాలా మంది బయటకు వచ్చారు.. ఈ రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రులు అయ్యారు. హింసకు తావులేదు. జనజీవన స్రవంతి లోకి రావాలని మేము కోరుతున్నాం. తుపాకిల ద్వారా హింస ద్వారా ఏమీ సాధించలేరుని వ్యాఖ్యానించారు. రైతులు ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు... ధాన్యం కొనుగోలు పై ప్రభుత్వం దృష్టి సారించి పూర్తిగా చేయాలని కోరుతున్న. 53 లక్షల టన్నుల ధాన్యాన్ని సేకరించేందుకు కేంద్రం రాష్ట్రంతో ఒప్పందం. ఇంకా అదనంగా తీసుకునేందుకు కేంద్రం సిద్ధంగా ఉంది.. ధాన్యం సేకరణ లో రాష్ట్ర ప్రభుత్వం పై నయా పైసా భారం పడదు. అదనపు సెంటర్ లు అయినా ఓపెన్ చేసి రైతుల దగ్గర ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పట్లో జరుగుతాయనే నమ్మకం నాకు లేదు. ఎన్నికలు ఎప్పుడు జరిగిన బీజేపీ సిద్ధమేనని కేంద్ర మంత్రి తెలిపారు. ఢిల్లీకి రేవంత్ కప్పం కడుతున్నారని పునరుద్ఘాటించారు.

## మునిగిపోతున్న నావ..వైకాపా

**భీమవరం,మే 23(జై భీమ్ న్యూస్):**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మునిగిపోయే నావ.. వచ్చే ఎన్నికలలో ఆ పార్టీకి ఆరు సీట్లు– కూడా రావన్న భయం వైసీపీ నేతలకు పట్టుకుందని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.. పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు కంటే ఏపీ లిక్కర్స్ స్కాం కేసు చాలా పెద్దదని ఆరోపించారు.. మభ్యపెట్టడం మాయ చేయడం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నైజమని దుయ్యబట్టారు.. రైతులు, వ్యవసాయం గురించి మాట్లాడే హక్కు వైసీపీకి లేదని మండిపడ్డారు. ఇరిగేషన్ వ్యవస్థ ను భ్రష్టు పట్టించిన చరిత్ర వైసీపీదే అన్నారు.. త్వరలో గోదావరి జిల్లాలో ఇరిగేషన్ వ్యవస్థను ఆధునికరిస్తామని వెల్లడించారు.. రాడార్ తో సర్వే చేసి డీపీఆర్ రిపోర్టులు సిద్ధం చేస్తున్నాం.. కూటమి ప్రభుత్వం రైతుల పక్ష పాత ప్రభుత్వం ధాన్యం కొని 48 గంటల్లో రైతులు ఖాతాల్లో సొమ్ము జమ చేస్తున్నాం అన్నారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem

# రెడ్ క్రాస్ సొసైటీ సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలి






**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**
**హనుమకొండ జిల్లా పరకాలలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బ్లడ్ స్టోరేజ్ సెంటర్, భవన నిర్మాణానికి శంకుస్థాపన**
**కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

రెడ్ క్రాస్ సొసైటీ సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గ కేంద్రంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్మించనున్న బ్లడ్ స్టోరేజ్ సెంటర్ నూతన భవనానికి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. బ్లడ్ స్టోరేజ్ సెంటర్, రెడ్ క్రాస్ సొసైటీ బిల్డింగ్ నిర్మాణ పనులను ఎంపీ కడియం కావ్య, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధుల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగాఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ వైద్యులుగా తమకు రక్తం విలువ తెలుసునని అన్నారు. తాను బ్లడ్ స్టోరేజ్ సెంటర్లో వైద్యురాలిగా పనిచేసినట్లు తెలిపారు. ప్రతి జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ రక్త నిధి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర గవర్నర్ సూచించారని పేర్కొన్నారు. రెడ్ క్రాస్ సేవలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా గవర్నర్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని నాలుగు జిల్లాలలో రెండు జిల్లాలు హనుమకొండ, వరంగల్ లలో రెడ్ క్రాస్ సొసైటీలు ఉన్నాయని అన్నారు. అదేవిధంగా భూపాలపల్లి, జనగామ జిల్లాలలో కూడా వీటిని ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. థలసేమియా బాధితులకు ఎప్పటికప్పుడు రక్తం ఎక్కించాల్సి ఉంటుందన్నారు. థలసేమియా భారీన పడిన చిన్నారులకు అప్పుడప్పుడు రక్తం లభించకపోవడంతో హైదరాబాద్ కు వెళ్తుంటారని పేర్కొన్నారు. అట్లాంటి వారందరికీ రెడ్ క్రాస్ ద్వారా సేవలు అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ రెడ్ క్రాస్ సేవలు మరింతగా విస్తరించాలని కోరారు. రెడ్ క్రాస్ సొసైటీకి ప్రజాప్రతినిధులుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. రెండు రోజుల క్రితం ఇక్కడ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో డిజబులిటీ సెంటర్ తో పాటు థలసేమియా సెంటర్ను ఏర్పాటు చేయాలని తనకు వినతి పత్రాన్ని అందించారని పేర్కొన్నారు. ఇది కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్నందున ఢిల్లీ కి వచ్చినట్లయితే హెల్త్ డిపార్ట్మెంట్ వారితో మాట్లాడి వాటి ఏర్పాటుకు కృషి చేద్దాం అన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ కొత్త తరహా సేవలను కృషి చేయాలని, ఇందులో భాగంగా మేనుస్ట్రువల్ హైజిన్ తో పాటు కౌమార దశ బాలికలకు రక్తహీనత ఏర్పడుతుంది కాబట్టి ఎప్పటికప్పుడు రక్త పరీక్షలు నిర్వహించి హిమోగ్లోబిన్ పెరగడానికి ఐరన్ మాత్రలను అందించాలన్నారు. మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలను నిర్వహించాలని సూచించారు. చిన్నచిన్న కేంద్రాలలో ముందుగా ఈ సేవలను ప్రారంభించాలన్నారు. ఇలాంటివి చేపట్టినట్లయితే రెడ్ క్రాస్ సేవలు పెరిగినట్లు అవుతాయని అన్నారు. డ్రగ్స్ మహమ్మారి పట్ల అవగాహన కల్పించాలని కోరారు. డి అడిక్షన్ సెంటర్ ను ప్రారంభించాలని కోరుతున్నట్లు తెలిపారు. వివిధ రకాల సేవలను అందించడం ద్వారా రెడ్ క్రాస్ సొసైటీ సేవలు ప్రతి ఊరి చివరి వరకు చేరతాయన్నారు. వివిధ రకాల సేవలను అందించడం ద్వారా సమాజాన్ని ఆదుకున్న వారవుతారని పేర్కొన్నారు. ఆరోగ్యవంతులు రక్తదానం చేయవచ్చునని తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా రక్తదాన శిబిరాలు నిర్వహించి అవసరార్థులకు అందజేయాలన్నారు. బ్లడ్ స్టోరేజ్ సెంటర్లో రక్త నిల్వలకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పరకాల పట్టణంలో కోటిన్నర నిధులతో ఆధునిక వసతులతో బ్లడ్ స్టోరేజ్ సెంటర్, రెడ్ క్రాస్ సొసైటీ భవన నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. సేవా భావంతో రెడ్ క్రాస్ సొసైటీ ముందుకెళ్తుందని చెప్తున్నారు. పరకాలలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ను ఏర్పాటు చేయడం సంతోషకరంగా ఉందన్నారు. ఆపద సమయంలో ఆదుకునే సొసైటీగా రెడ్ క్రాస్ కు ప్రజలలో మంచి పేరు ఉందన్నారు. బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ని ఏర్పాటు చేయడం ద్వారా ప్రాణదాతలుగా నిలిచిన వారవుతారని అన్నారు. పరకాల చుట్టుపక్కల ఉన్న ప్రాంతాలలో అత్యవసర పరిస్థితులలో ఉన్నవారికి రక్త నిధి కేంద్రం అందుబాటులోకి వస్తుందన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సామాజిక స్పృహ కల్పించే వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తుంటారని పేర్కొన్నారు. సమాజానికి మన వంతు బాధ్యతగా యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలన్నారు. రక్తదానం చేయడం వల్ల ఎలాంటి ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు. రక్తదానంపై అపోహలు వద్దని సూచించారు. ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వలన ఆరోగ్యం మరింత మెరుగవుతుందన్నారు. రక్తదానం పై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. రక్తదానం చేయడం వలన ప్రాణదాతలుగా నిలుస్తామన్నారు. రక్తదానం చేయడంపై ప్రజలలో చైతన్యం తీసుకురావాలన్నారు. పరకాలలో ఏర్పాటుచేస్తున్న బ్లడ్ స్టోరేజ్ సెంటర్ కు, అభివృద్ధి చేసేందుకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని సొసైటీకి హామీ ఇచ్చారు. గ్రామాలలో గుడుంబా, డ్రగ్స్ నిర్మూలనకు సహకరించాలని, నిర్మూలనకు చైతన్యం తీసుకురావాలన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ రాష్ట్ర గవర్నర్ నుండి బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ఏర్పాటుకు లేఖ అందిందన్నారు. రెడ్ క్రాస్ సొసైటీకి రాష్ట్ర గవర్నర్ చైర్మన్ గా ఉంటారని పేర్కొన్నారు. ప్రతి జిల్లాలో రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా బ్లడ్ బ్యాంక్ ఉండాలని లేఖ వచ్చిందన్నారు. హనుమకొండ జిల్లాలో హనుమకొండ తో పాటు రెండో బ్లడ్ బ్యాంకు పరకాలలో ప్రారంభం చేసుకున్నామని అన్నారు. రెడ్ క్రాస్ లాంటి సొసైటీల ద్వారా రక్తదాన శిబిరాల నిర్వహణతో రక్త నిధికి చేరుతుందని అన్నారు. పరకాలలో బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ఏర్పాటు చేయడం ద్వారా చుట్టుపక్కల ఉన్న ప్రాంతాలతో పాటు భూపాలపల్లి వరకు ఉపయోగపడుతుందన్నారు. బ్లడ్ స్టోరేజ్ సెంటర్ పరకాల సివిల్ ఆసుపత్రికి అనుసంధానమై ఉంటుందన్నారు. ఈ సెంటర్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సమాజానికి ఉత్తమ సేవలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఆర్డిఓ డాక్టర్ నారాయణ, సిహెచ్సి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గౌతమ్ చౌహన్, హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయ్ చందర్ రెడ్డి, ప్రతినిధులు బొమ్మినేని పాపిరెడ్డి, ఇ.వి. శ్రీనివాసరావు, డాక్టర్ సంధ్యారాణి, వేణుగోపాల్, డాక్టర్ శేషు మాధవ్, రమణారెడ్డి, ఇతర సభ్యులతో పాటు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారిణి నాగలక్ష్మిని సన్మానించిన దేవన్నపేట గ్రామస్తులు

**ఆల్ ఇండియా యూనివర్సిటీ సాఫ్ట్ బాల్ పోటీలకు కేయూ నుండి పాల్గొన్న నాగలక్ష్మి**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

గత నెల ఏప్రిల్ 30 నుండి మే 3 వరకు నెల్లూరు లోని విక్రమ సింహపురి యూనివర్సిటీలో జరిగిన ఆల్ ఇండియా యూనివర్సిటీ సాఫ్ట్ బాల్ పోటీలకు కాకతీయ యూనివర్సిటీ మహిళా జట్టు పాల్గొనడం జరిగింది. ఈ జట్టులో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్ లోని దేవన్నపేటకు చెందిన పోలేపల్లి నాగలక్ష్మి తండ్రి రాజు పాల్గొని మంచి ప్రతిభ కనబరచినందుకు, వారి తల్లి దండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకొచ్చినందుకు గ్రామ పెద్దలు క్రీడాకారిణి నాగలక్ష్మిని, ఎంజెపి వ్యాయామ ఉపాధ్యాయుడు (కోచ్) పంజాల జగదీష్ నీ అభినందించి శాలువాతో సత్కరించారు. భవిష్యత్తులో ఇలాంటి క్రీడలలో పాల్గొని మంచి విజయాలను సాధించాలన్నారు. వీరిలో పంజాల భూపాల్ గౌడ్, అయ్యాల సాంబరెడ్డి, రాజు, రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమాలతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలి

**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లాలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం పెంచే విధంగా బడిబాట కార్యక్రమాన్ని సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో రానున్న విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచే విధంగా చేపట్టనున్న బడిబాట కార్యక్రమం పై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బడిబాట కార్యక్రమ నిర్వహణకు ప్రణాళిక అవసరమని, తహసిల్దార్, ఎంపీడీవోలు, ఎంఈఓలు సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఈవోలు సమావేశాన్ని నిర్వహించుకోవాలని, మండల ప్రత్యేకాధికారిని కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. గ్రామాలలో బడిబాట పై అవగాహన కార్యక్రమాలు అధికారులు సమన్వయంతో నిర్వహించాలన్నారు. బడిబాట కార్యక్రమాల నిర్వహణతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరిగే విధంగా కృషి చేయాలన్నారు. జూన్ 6వ తేదీ నుండి వివిధ కార్యక్రమాలను ప్రణాళికబద్ధంగా నిర్వహించాలన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో విద్యా ప్రగతిలో వెనకబడిన విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతతో కంప్యూటర్ విద్యా బోధన ద్వారా మెరుగుపరిచే విధంగా నిరంతర పర్యవేక్షణ చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ చేయాలన్నారు. పాఠశాలల విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి ఏకరూప దుస్తులు సిద్ధంగా ఉండేవిధంగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి ఉత్తీర్ణులు అయిన విద్యార్థులు ప్రభుత్వ, కేజీబీవీ విద్యాసంస్థల్లో ఇంటర్మీడియట్ చదివేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. పాఠశాల లకు అవసరమైన వసతుల కల్పన విషయమై ఎంపీడీవోల దృష్టికి తీసుకెళ్లి ఎంఎన్ఆర్ ఈజీఎస్ ద్వారా పనులు పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా బడిబాట కార్యక్రమాల నిర్వహణపై జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి వివిధ అంశాల గురించి సంబంధిత శాఖల అధికారులకు వివరించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ విద్యాలత, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, ఎంఈవోలు, తర అధికారులు పాల్గొన్నారు.

## చిన్ననాటి మిత్రుడి కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొన్న రాజగోపాల్ రెడ్డి

**చౌటుప్పల్, జై భీమ్ న్యూస్**





చౌటుప్పల్ పట్టణంలోని లక్కారంలో వివిఎం ఫంక్షన్ హాల్ లో జరిగిన నారాయణపూర్ మండల్ సర్వేల్ గ్రామానికి చెందిన తన చిన్ననాటి మిత్రుడు దారా వెంకటేశ్వర్లు కుమారుడి వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. చౌటుప్పల్ పట్టణంలోని వలిగొండ రోడ్డులో ఉన్న ఎస్ఎం రెడ్డి కన్వెన్షన్ హాల్లో జరిగిన చౌటుప్పల్ మండలంలోని అల్లాపురం గ్రామానికి చెందిన అర్ద రామచంద్రా రెడ్డి కుమారుడి వివాహామహొత్సవంలొ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,వైస్ చైర్మన్ ఆకులు ఇంద్రసేనారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భోయ దేవేందర్,మాజీ కౌన్సిలర్ ఎండీ బాబాషరీఫ్,అర్ద వెంకట్ రెడ్డి,మొగుదాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి పోటి ప్రపంచంలో విద్యార్ధిలో బాషా నైపుణ్యాలపై చాలా ఉంటుంది

**కేయూ ఆంగ్ల విభాగ పాఠ్య ప్రణాళిక అధ్యక్షురాలు పి. నిర్మల**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఆంగ్ల బాష బోధనను డిగ్రీ మూడవ సంవత్సరం నుంచి తొలగిస్తూ, అదే విధంగా క్రెడిట్స్ ను 20 నుంచి 12 కు తగ్గించాటాన్ని వ్యతిరేకిస్తూనట్టు కాకతీయ విశ్వవిద్యాలయ ఆంగ్ల విభాగ పాఠ్య ప్రణాళిక అధ్యక్షురాలు పి. నిర్మల ఒక ప్రకటనలో తెలిపారు, విశ్వవిద్యాలయ ఆంగ్ల విభాగంలో తన అద్యక్షతన, ఆంగ్ల విభాగంలో మే 23న యూనివర్సిటీ పరిధిలోని యూనివర్సిటీ కాలేజీల, అనుబంధ కళాశాలల ఆంగ్ల విభాగ అధ్యాపకులు, ఆంగ్ల బోధకుల తో సమావేశం నిర్వహించారు. ఇటివల హైదరాబాద్ తెలంగాణా ఉన్నత విద్యామండలి ఆన్లైన్ లో సంబందిత అధికారులతో నిర్వహించిన సమావేశంలో తీసుకున్న ఈ నిర్ణయాన్ని తీసుకున్నారని, దీని ప్రాభవం నేటి పోటి ప్రపంచంలో విద్యార్థిలో బాషా నైపుణ్యాల పై చాలా ఉంటుందని, వీదేశీ యూనివర్సిటీలు ఆంగ్ల బాషలో 20 క్రెడిట్స్ తప్పనిసరి చేసాయి అని, 20 నుంచి 12 కు క్రెడిట్స్ తగ్గించటం తో వీదేశీ ఉన్నత విద్య అవకాశాల పై చాల ప్రభావం ఉంటుంది అని, ఇది విద్యార్థికి నష్టదయాకమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విభాగ అధిపతి డాక్టర్ బి. దీపా జ్యోతి, డాక్టర్ ఆర్. మేఘనా రావు, ఆచార్య సి. శారద, పాలక మండలి సభ్యులు ఆచార్య ఎం. నవీన్, డాక్టర్ రామ్ భాస్కర్ రాజు, డాక్టర్ శ్రీనాథ్, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ జులా సత్యం, డాక్టర్ చందు లాల్, డాక్టర్ సుజాత, డాక్టర్ డి.విజయప్రకాష్, డాక్టర్ హేప్సీబ్ తదితరులు పాల్గొన్నారు.



## బాల సదనం నుండి అమెరికకు దత్తత

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

చట్టబద్ధమైన దత్తత ప్రక్రియ శుక్రవారం రోజున జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య ఆధ్వర్యంలో జరిగింది, సంబంధిత వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అనుబంధ శిశు గృహ, బాల సదనంలో ఆశ్రయం పొందుచున్న బాలిక (10) వివరాలను కేంద్ర దత్తత వనరుల విభాగంకు ఆన్లైన్ చేయగా అమెరిక దేశానికి చెందిన దంపతులు అంతర్ రాష్ట్ర దత్తత కోసం దరఖాస్తు చేసుకోగా దరఖాస్తును పరిశీలించిన కేంద్ర దత్తత వనరుల విభాగం సీనియారిటీ ప్రకారం గతంలో శిశు గృహ, బాలసదనంలో రక్షణ సంరక్షణ పొంది నిబంధనల మేరకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఇంటర్ కంట్రీ ఆడాప్షన్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాతృత్వం ఒక వరమని అందుకు చట్ట బద్ధమైన దత్తత ప్రధాన మార్గమని, పిల్లలు లేని దంపతులు చట్ట బద్ధమైన దత్తతను తీసుకోవాలని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి మాట్లాడుతూ ఇప్పటి వరకు 10 మంది పిల్లలను ఇంటర్ కంట్రీ అడాప్షన్ లో భాగంగా ఇటలీ, మాల్టా, లండన్, అమెరిక దేశాలకు దత్తత ఇచ్చామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు సందసాని రాజేంద్ర ప్రసాద్, బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ సిహెచ్ అవంతి, బాల సదనం సూపరింటెండెంట్ ఎం కళ్యాణి, జిల్లా బాలల పరిరక్షణ ఇన్చార్జి అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం మౌనిక, దత్తత కేంద్రం సోషల్ వర్కర్ సంగి చైతన్య తదితరులు పాల్గొన్నారు.



# చట్టాలను కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు





**కార్మిక లోక పక్షాన ఉద్యమిస్తాం**
**ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

బిఆర్ఎస్ కార్మిక విభాగం, హనుమకొండ జిల్లా పార్టీ ఆధ్వర్యంలో బాలసముద్రంలోని పార్టీ కార్యాలయంలో కార్మిక సంక్షేమ మహోత్సవంలో వివిధ కార్మిక సంఘాల నాయకుల సమావేశం జరిగింది. దాస్యం వినయ భాస్కర్ ఆధ్వర్యంలో సమావేశంలో వివిధ సంఘాల నాయకులు చర్చించి తీసుకున్న తీర్మానాలు... కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లని ఉపసంహరించుకోవాలి. ఎలక్షన్స్ ముందు ఇచ్చిన హామీని ఆటో కార్మికులకు రూపాయలు 12,000/ తక్షణమే అమలు చేయాలి. ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్నటువంటి 14 రంగాల కార్మికులకి పెండింగులో ఉన్న బిల్లులను విడుదల చేయాలి. గత ప్రభుత్వం కేటాయించిన కార్మిక భవన స్థలంలో భవన నిర్మాణం జరిపించాలి. భవన నిర్మాణరంగా కార్మికుల అడ్డాలపై సౌకర్యాలు కల్పించాలి, వైద్య పరీక్షలు జరిపించి వైద్యం చేపించాలి. నగరంలోని చిరు వ్యాపారులపై దౌర్జన్యాన్ని ఆపి చిరు వ్యాపారస్తుల చట్టం2014 ని వెంటనే జిడబ్ల్యుఎంసి నగరంలో అమలు చేయాలి. జిల్లాలోని ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించి చిరు వ్యాపారులకు వసతులు కల్పించాలి. అసంఘటిత రంగంలో పనిచేస్తున్నటువంటి హెూటల్ రెస్టారెంట్, షాపింగ్ మాల్స్ కార్మికులకి ఈఎస్ఐ, పిఎఫ్ కనీస వేతనం రూ. 26000/- 8 గంటల పని అమలు చేయాలి. ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చుకోవాలి. ఆశ,అంగన్వాడి,స్కీం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వర్కర్లకు కనీస వేతనం 26000 చెల్లించాలి. తీర్మానాల హక్కుల సాధనకై ఈనెల 27వ తారీకు సోమవారం రోజున హనుమకొండ జిల్లా కలెక్టర్ ఆఫీసు ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుంది. ఈఎస్ఐ, పిఎఫ్ సంస్థల అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరుగుతుంది. ఈనెల 29న ఆటో కార్మికుల క్షతగాత్రుల కుటుంబాలను వినయ్ భాస్కర్ గారు కలుసుకోవడం జరుగుతుంది. ఈ నెల 30 తారీఖున ఆటో కార్మికులు అందరూ కలిసి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది. కాజీపేట రైల్వే స్టేషన్ దగ్గర ఆటో కార్మికులపై రైల్వే అధికారుల వేధింపులను వెంటనే ఉపసంహరించుకోవాలి. సమస్యల పరిష్కారం కోసం దాస్యం వినయ్ భాస్కర్ కార్మికుల పక్షాన హక్కుల సాధనకై వెన్నంటే ఉంటానని కార్మికులు అందరూ ఐక్యంగా సమస్యలు పరిష్కారం కోసం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. సమావేశాలు సదస్సులు ప్రచార కార్యక్రమాలు నిర్వహించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొస్తాము. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జూన్ 9న భారత రాష్ట్ర సమితి కార్మిక అనుబంధ విభాగం పాల్గొని విజయవంతం చేస్తుంది. ఈనెల 31 తారీకు రోజున అన్ని కార్మిక సంఘాల ముగింపు సమావేశం జరుగుతుంది. ఈ సమావేశ అధ్యక్షులు నాయిని రవి నాయకులు ఇంజాల మల్లేశం, ఈసంపల్లి సంజీవ మహమూద్ ఇస్మాయిల్ తేలు సారంగపాణి జి నరహరి, రవీందర్ రెడ్డి రఘుపతి రెడ్డి, రఘు, శివకుమార్ రాజారపు రాజు శ్రీధర్ రెడ్డి వివిధ సంఘాల నాయకులు ప్రతినిధులు పాల్గొన్నారు.

## బైక్‌ను ఢీకొన్న లారీ.. వ్యక్తి దుర్మరణం

చౌటుప్పల్: జై భీమ్ న్యూస్



బైక్‌ను లారీ ఢీకొట్టిన ఘటనలో ఓవ్యక్తి దుర్మరణం చెందాడు. ఈ ఘటన చౌటుప్పల్ మండల కేంద్రంలోని వలిగొండ రోడ్డులో జరిగింది. సిఐ మన్మథ కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, అల్లాపురం గ్రామానికి చెందిన గూడూరు బుచ్చిరెడ్డి(59), శుక్రవారం గ్రామంలోని బంధువుల వివాహానికి గ్రామానికి చెందిన ఫక్కీరు అల్వాల్ రెడ్డి(62), తో కలిసి బైక్ పై అల్లాపురం నుంచి వలిగొండ రోడ్డులో ఉన్న ఎస్ఎంఆర్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ కి వెళుతుండగా ఈ క్రమంలో మార్గ మధ్యలో వలిగొండ రోడ్డులో గల భారత్ పెట్రోల్ పంపు సమీపంలో సుమారు మధ్యాహ్నం 12 గంటల సమయంలో చౌటుప్పల్ నుండి వలిగొండ వైపు వారి వెనుక నుండి వెళుతున్న లారీ (ట్యాంకర్) నెంబర్ ఏపీ 07 టియు 6129 గల డ్రైవర్ అజాగ్రత్తగా అతివేగంతో వెళ్తున్న లారీ బైక్ ను వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ఘటనలో బుచ్చిరెడ్డి లారీ టైర్ ల కిందికి వెళ్లడంతో తీవ్రగాయాలపాలై అక్కడికక్కడే మృతిచెందాడు. అదే సమయంలో బైక్ నడుపుతున్నటువంటి అల్వాల్ రెడ్డి కి కుడి చేతికి, వీపుకు తీవ్ర రక్త గాయాలయ్యాయి. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మన్మథ కుమార్ తెలిపారు.

## భారీగా ఎండు గంజాయి పట్టుకున్న వరంగల్ నార్కోటిక్ పోలీసులు

**నమ్మదగిన సమాచారంతో సుమారు 1,05,38,000 రూపాయలు విలువ గల, అందాజ 210 కిలోలు 760 గ్రాములు నిషేదిత ఎండు గంజాయి పట్టివేత.**






వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్

వరంగల్ నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో విరోధుల శ్రీను అనే వ్యకి అడవి అన్నవరం, ఆంధ్రప్రదేశ్ నుండి బయలుదేరి ఖమ్మంలో భాస్కర్, రాము, వినోద్ లను కలిసి, ఈ నలుగురు మరిపెడ-తొర్రూరు-వరంగల్ మీదుగా అక్రమంగా గంజాయి తరలించుతూ హైదరాబాద్ లో అమ్మడానికి వెళ్తుండగా అదుపులోకి తీసుకోవడం జరిగింది. శుక్రవారం ఉదయం నమ్మదగిన సమాచారం రాగా రాజు ఎస్ఐ సిబ్బందితో రవీందర్ ఇన్స్పెక్టర్ ఆదేశానుసారం శు క్రవారం ఉదయం ఉర్సు గుట్ట జంక్షన్ వద్ద ఉండగా ట్రాక్టర్ లో గంజాయి అక్రమంగా అడవి అన్నవరం, ఆంధ్రప్రదేశ్ నుండి హైదరాబాద్ కు నలుగురు నిందితులు తక్కువ ధర కొనుగోలు చేసి హైదరాబాద్ కి అమ్మడానికి వెళ్తుండగా ఎస్ఐ రాజు సిబ్బంది పై నలుగురు నిందితులను పట్టుకొని అందులో ట్రాక్టర్ వాహనంలో ఉన్న 105 ప్యాకెట్లు సుమారు 210 కిలోలు 760 గ్రాములు గల గంజాయిని స్వాధీనం చేసుకొని, ట్రాక్టర్ తో ట్రాక్టర్ కి పైలట్ వెహికల్ షిఫ్ట్ కార్ ను, నిందితుల దగ్గర ఉన్న 5 సెల్ ఫోన్స్ ని స్వాధీనపరచుకోవడం జరిగింది. ఈ మొత్తం గంజాయి సుమారు 210 కిలోలు 760 గ్రాములు వాటి యొక్క మొత్తం విలువ రూ 1,05,38,000 /- రూపాయలుగా ఉంటుంది. ఇట్టి గంజాయిని తరలిస్తున్న నిందితులపై వరంగల్ నార్కోటిక్స్ పోలీస్ స్టేషన్ నందు ఎఫ్ఐఆర్ నమోదు చేసి నిందితులను జుడిషియల్ కస్టడీకి పంపించడం జరుగింది. గతంలో గుగులోతు భాస్కర్ అలియాస్ స్వామి పైన కేతావత్ రాము నాయక్ తండ్రి మేగ్య పైన, కొర్ర వినోద్ కుమార్ తండ్రి మంగ్య పైన ఇంతకు ముందు వివిధ పోలీస్ స్టేషన్ లలో గంజాయికి సంబందించిన కేసులు అయ్యి, జైలుకి కూడా వెళ్ళడం జరిగింది. అదుపులో ఉన్న నిందితుల వివరాలు గుగులోతు భాస్కర్ (38) అలియాస్ స్వామి తండ్రి తిరుపతి ధర్మారం తండ, మర్రిపెడ మండలం, మహబూబాబాద్ జిల్లా, కేతావత్ రాము నాయక్ (33) మేగ్య పెద్దమునిగేడు గ్రామం, నేరేడుగొమ్ము మండలం, నల్గొండ జిల్లా, ప్రస్తుత నివాసం ఇంజపూర్ కమన్, సాగర్ హైవే రోడ్, రంగ రెడ్డి జిల్లా, కొర్ర వినోద్ కుమార్(30) తండ్రి మంగ్య పూరి తండ, కంబాలపెల్లి గ్రామం, మహబూబాంబాద్ జిల్లా, ప్రస్తుత నివాసం కేత్లాపూర్, గచ్చిబౌలి, హైదరాబాద్, విరోధుల శ్రీను(37) తండ్రి దేముడు, వలసంపేట, నాతవరం, అనకాపల్లి జిల్లా, ఆంధ్రప్రదేశ్ లతో పాటు పరారిలో ముగ్గురు నిందితుల ఉన్నారు. వారి వద్ద నుండి 210 కిలోలు 760 గ్రాములు నిషేదిత ఎండు గంజాయి విలువ 1,05,38,000/-రూపాయలు, ట్రాక్టర్ వాహనము, షిఫ్ట్ కారు, 5 సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నారు. ఈ గంజాయిని నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన రవీందర్, ఇన్స్పెక్టర్, ఎస్ఐలు శ్రీకాంత్, రాజు, మొగిలి, హెడ్ కానిస్టేబుళ్లు రంగయ్య, నిరంజన్, సోమలింగం, శ్రీనివాస్ మరియు కానిస్టేబుల్ లు ఏ. రాజు, కే. శ్రీనివాస్, బి.శ్రీనివాస్, ఎం. రాజేష్, పి. విజయ్, రహీం, కుమారస్వామి, సంపత్, సతీష్, సునీల్ లను కే సైదులు డిఎస్పీ అబినందించారు.

## యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్, గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

ఈ నెల 25వ తేదీన జరగనున్న యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్ష, గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్, గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత శాఖల ఆధ్వర్యంలో పరీక్షల నిర్వహణకు చేసిన ఏర్పాట్లను ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీన జరిగే యూపిఎస్సి సివిల్స్ ప్రిలిమ్స్, గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్షల నిర్వహణకు కేటాయించిన పరీక్షా కేంద్రాల వద్ద నిబంధనల మేరకు ఏర్పాట్లు ఉండాలని అన్నారు. పరీక్ష నిర్వహణకు ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్రం వద్ద తగిన పోలీస్ బందోబస్తు ఉండాలన్నారు. రెండు పరీక్షలు నిర్వహణ దృష్ట్యా నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా ఆ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్ష ఈనెల 25వ ఉదయం 9:30 నుండి 11:30 గంటల వరకు మొదటి సెషన్ పరీక్ష, మధ్యాహ్నం రెండున్నర నుండి 4:30 గంటల వరకు రెండో సెషన్ పరీక్ష ఉంటుందన్నారు. ఈ పరీక్ష నిర్వహణ కోసం 10 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్ పరీక్ష ను 4141 మంది అభ్యర్థులు రాయనున్నారని పేర్కొన్నారు. యూపీఎస్సీ పేర్కొన్న నిర్ణీత సమయంలో పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు చేరుకోవాలని సూచించారు. పరీక్ష కేంద్రాలలోనికి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదన్నారు. అదేవిధంగా ఈనెల 25వ తేదీన గ్రామ పాలన ఆఫీసర్స్ టెస్ట్ 2025 పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు తెలిపారు. ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు గ్రామ పాలన ఆఫీసర్స్ పరీక్ష ఉంటుందన్నారు. 132 మంది అభ్యర్థులు ఈ పరీక్షను రాయనున్నట్లు పేర్కొన్నారు. గ్రామ పాలన ఆఫీసర్స్ టెస్ట్ నిర్వహణకు హనుమకొండలోని సెయింట్ పీటర్స్ సెంట్రల్ పబ్లిక్ స్కూల్ లో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్, గ్రామ పాలన ఆఫీసర్స్ టెస్ట్ నిర్వహణకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లను చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్చార్జి అదనపు కలెక్టర్ వైవి గణేష్, యూపీఎస్సీ అధికారి కేశ్ రామ్ మీనా , ఏసిపి నరసింహారావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి గౌరీ శంకర్, పరీక్షా కేంద్రాల సూపరింటెండెంట్లు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లిక్కర్ స్కామ్‌లో జగన్‌పై నిందలు

అమరావతి : ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో వైఎస్ జగన్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మాజీ మంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత శైలజానాథ్ మండిపడ్డారు.. సీఎం చంద్రబాబు అధికార దుర్వి నియోగం చేస్తున్నారని విమర్శించిన ఆయన.. జగన్ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. మద్యం అక్రమాలపై ఆధారాలు చూపాలని వైఎస్ జగన్ సవాల్ చేశారు.. దీనిపై ఏమీ సమాధానం చెప్పలేక టీడీపీ నేతలు చేతులు ఎత్తేశారని సెటైర్లు వేశారు.. నిజంగా డేటా డిలిట్ చేస్తే దాని వెనుక మొత్తం డిపార్ట్‌మెంట్ ఉన్నట్టే కదా..? అని ప్రశ్నించారు. ఆధారాల్లేవని ఒకవైపు చెప్తూనే మరోవైపు బ్యాక్‌ఎండ్ లో ఉన్నాయని రాశారు. అంటే బ్యాక్‌ఎండ్‌లో మీకు కావాల్సినట్టు ఆధారాలు తయారు చేస్తున్నారనే అనుమానం కలుగుతోందన్నారు. మద్యం కేసులో సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్, ఏపీ బీజేపీ చీఫ్ పురంధేశ్వరి ఒక్కొక్కరు ఒక్కో రీతిలో ఆరోపణలు చేశారని శైలజానాథ్ ఫైర్ అయ్యారు.. నిజంగా అక్రమాలు జరిగి ఉంటే బేవరేజ్ కార్పోరేషన్ అధికారులందరి మీదా ఎందుకు కేసులు పెట్టలేదని ప్రశ్నించారు.

## ఢిల్లీలో జరగనున్న నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో నివేదిక సమర్పించనున్న సిఎం రేవంత్ రెడ్డి

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్





తెలంగాణలో 2047 నాటికి సాధించదల్చుకున్న లక్ష్యాలు, సుపరిపాలన విధానాలతో పాటు సమగ్రాభివృద్ధికి కేంద్రం అందించాల్సిన సహాయ సహకారాలపై శనివారం ఢిల్లీలో జరగనున్న నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ (నీతి ఆయూగ్స్ గవర్ణింగ్ కౌన్సిల్) సమావేశంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రత్యేక నివేదికను సమర్పించనున్నారు. రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా పెట్టుబడుల సాధన, మౌలిక వసతుల అభివృద్ధికి తెలంగాణ రైజింగ్ (తెలంగాణ రైసింగ్) విజన్‌తో ముందుకు సాగుతున్న తీరును, 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధించడానికి నిర్ధేశించుకున్న లక్ష్యాలను సమగ్రంగా వివరిస్తారు. 'వికసిత్ రాజ్య ఫర్ వికసిత్ భారత్ 2047' ఎజెండాతో ఢిల్లీ ప్రగతి మైదాన్‌లోని భారత్ మండపంలో నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్' ను ముఖ్యమంత్రి ఆవిష్కరించనున్నారు. 2018 తర్వాత తొలిసారిగా తెలంగాణ ముఖ్యమంత్రి నీతిఆయోగ్ సమావేశానికి హాజరవుతున్నారు. ముఖ్యంగా ఐటీ, ఫార్మా, అర్బనైజేషన్‌లో ముందున్న తెలంగాణ వాటిల్లో మరింత వేగంగా ముందుకు పోయేందుకు చేపడుతున్న చర్యలను వివరించనున్నారు. తెలంగాణలో మౌలిక సదుపాయాల కల్పన, సమగ్రాభివృద్ధిలో భాగంగా రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్), రేడియల్ రోడ్లు, డ్రైపోర్ట్, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, ఐటీఐలను ఏటీసీలుగా మార్పు, యువతకు నైపుణ్య శిక్షణతో పాటు ప్రపంచ స్థాయి సౌకర్యాలతో యూనివర్సిటీల ఏర్పాటుపై ప్రభుత్వం తీసుకున్న చొరవను గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం ముందు వివరిస్తారు. వ్యవసాయ రంగం అభివృద్ధికి చేసిన రుణమాఫీ, వరికి బోనస్, సంక్షేమంలో భాగంగా అందిస్తున్న సన్న బియ్యం, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే పథకం.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ సరఫరా, రూ. 500 కే సిలిండర్ సరఫరా వంటి రాష్ట్రంలో నిరుపేదల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తెలియజేస్తారు. సామాజిక సాధికారతలో భాగంగా ఎస్సీ కులాల ఉప వర్గీకరణ, కుల గణన, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని శాసనసభలో తీర్మానించిన అంశాలనూ సమావేశంలో ముఖ్యమంత్రి ప్రస్తావించనున్నారు.

## హాసన్ పర్తి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన కాజీపేట నూతన ఏసీపీ ప్రశాంత్ రెడ్డి

వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్

వరంగల్ పోలీస్ కమిషనరేట్ హాసన్ పర్తి పోలీస్ స్టేషన్ ను కాజీపేట ఏసీపీ పింగళి ప్రశాంత్ రెడ్డి సందర్శించడం జరిగింది. ఇన్స్పెక్టర్ చేరాలు, ఎస్సైలు దేవేందర్, రవి, ఏఎస్ఐ సిద్ధయ్య, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుళ్లు, హెూంగార్డ్ సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు చేశారు. అనంతరం స్టేషన్ లోపల బయట పరిసరాలు, రికార్డులు, రిసెప్షన్, రైటర్ రూమ్, విజిటర్స్ ప్లేస్ లను చూడడం జరిగింది.



## నికర ఎఫ్‌డిఐల్లో 96 శాతం పతనం




విదేశీ పెట్టుబడులకు భారత్ ఆశజనకంగా కానరావడం లేదు. దేశ ఆర్థిక వ్యవస్థలో బలహీనతలు డిమాండ్‌ను సన్నగిల్లేలా చేస్తోంది. ఈ నేపథ్యంలోనే గడిచిన ఆర్థిక సంవత్సరం (2024-25)లో నికర విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు ఏకంగా 96 శాతం పతనమై 353 మిలియన్ డాలర్లకు పడిపోయాయని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) వెల్లడించింది. విదేశీ కంపెనీల ఇక్కడి పెట్టుబడుల నుంచి భారత కంపెనీలకు చెందిన విదేశాల్లోని పెట్టుబడులను తీసేస్తే.. మిగిలేది నికర ఎఫ్‌డిఐలుగా పరిగణిస్తారు. కరోనా కాలం 2020-21లోనూ ఏకంగా 44 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చాయి. తదుపరి ఏడాది 38.6 బిలియన్లు, 2022-23లో 28 బిలియన్ డాలర్లు, 2023-24లో 10.1 బిలియన్లుగా చివరగా 2024-25లో కేవలం 0.4 బిలియన్లు (353 మిలియన్లు) ఎఫ్‌డిఐలు నమోదయ్యాయి. 2024-25లో స్థూల పెట్టుబడులు 81 బిలియన్లుగా, ఇంతక్రితం ఏడాది 71.3 బిలియన్లుగా, 2022-23లో 71.4 బిలియన్లుగా చోటు చేసుకున్నాయి. అత్యధిక పెట్టుబడులు సింగపూర్, అమెరికా, యుఎఇ, మారిషాస్, నెథర్లాండ్ దేశాల నుంచి అధిక ఎఫ్‌డిఐలు వచ్చాయి. 2024-25లో భారత కంపెనీలు విదేశాల్లో 29.2 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టాయి. ఇంతక్రితం ఏడాది పెట్టుబడులతో పోల్చితే 75 శాతం పెరుగుదల నమోదయ్యింది.

## త్వరలో ఎన్‌ఎస్‌ఇ లిస్టింగ్




నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ (ఎన్‌ఎస్‌ఇ) ఎనిమిదేళ్ల నిరీక్షణ తర్వాత ఎట్టకేలకు పబ్లిక్ ఇష్యూకు రానుంది. సెబీ అనుమతులు లభించే అవకాశం ఉంది. ఎన్‌ఎస్‌ఇ లిస్టింగ్ అంశాన్ని స్వయంగా సెబీ ఛైర్మన్ తుహిన్ కాంత పాండే వెల్లడించారు. ఎన్‌ఎస్‌ఇ ఐపిఒకు సంబంధించిన అన్ని పెండింగ్ సమస్యలు త్వరలోనే తొలగనున్నాయన్నారు. అయితే ఎప్పటిలోగా ఈ సమస్యలు పరిష్కారమవుతాయనే విషయాన్ని మాత్రం ఆయన వెల్లడించలేదు. రెగ్యులేటరీ ఆందోళన నేపథ్యంలో ఎన్‌ఎస్‌ఇ ఐపిఒ ప్రతిపాదన గత ఎనిమిదేళ్లకు పైగా మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ వద్దనే పెండింగ్‌లో ఉంది. సిబ్బందికి ఇచ్చే పరిహారం, క్లియరింగ్ కార్పొరేషన్‌లో యాజమాన్యం, టెక్నాలజీ వంటి అనేక అంశాలపై సెబీ పలు ప్రశ్నలు సంధించింది. దీని కారణంగా ఐపిఒ రాక ఆలస్యం అవుతోంది. ఎన్‌ఎస్‌ఈ విలువ సుమారు రూ.4.7 లక్షల కోట్లుగా ఉంది. దీంతో భారత్‌లోనే 10వ అత్యంత విలువైన ప్రయివేటు కంపెనీగా నిలిచింది.

## బజాజ్ చేతికి కేటీఎం మెజారిటీ వాటాల కొనుగోలుకు ప్రయత్నాలు

రుణాల ఊబిలో కూరుకుపోయి కష్టాలు పడుతున్న ఆస్ట్రియాకు చెందిన బైక్‌ల తయారీ కంపెనీ కేటీఎంలో మెజారిటీ వాటాలు కొనుగోలు చేయాలనుకుంటున్నట్టు బజాజ్ ఆటో ప్రకటించింది. తమ పూర్తి యాజమాన్య సంస్థ బజాజ్ ఆటో ఇంటర్నేషనల్ హెూల్డింగ్స్ బీవీ ద్వారా ఈ కొనుగోలు చేయాలనుకుంటున్నట్టు వెల్లడించింది. ఇందుకోసం ఇప్పటికే 80 కోట్ల యూరోల (రూ.7,765 కోట్లు) రుణ ప్యాకేజి సమకూర్చినట్టు తెలిపింది. అన్ని రకాల అనుమతులు సాధించినట్టయితే కేటీఎంలో ప్రస్తుతం మైనారిటీ వాటాలున్న బజాజ్ మెజారిటీ వాటాలతో ఆ కంపెనీ యజమానిగా మారుతుందని ఆ ప్రకటనలో పేర్కొంది. ఉమ్మడి అభివృద్ధి కార్యక్రమం కింద భారత్ కేంద్రంగా నిర్వహిస్తున్న కేటీఎం వ్యాపారాల్లో వేగం పెంచే కృషిని కొనసాగిస్తామని బజాజ్ తెలిపింది. ఈ కార్యక్రమం కింద ఉభయ సంస్థలు ఉమ్మడిగా బైక్‌ల అభివృద్ధి, తయారీ, విక్రయ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. 80 దేశాలకు ఎగుమతి చేస్తున్నాయి. కేటీఎం రుణ పునర్నిర్మాణానికి, వ్యాపారాల కొనసాగింపునకు తాము సమకూర్చిన నిధులు ఉపయోగపడతాయని కంపెనీ ఆ ప్రకటనలో తెలిపింది. ఆ 80 కోట్ల యూరోల్లో 20 కోట్ల యూరోలు ఇప్పటికే అందించామని, మిగతా సొమ్మును త్వరలో సమకూరుస్తామని కూడా పేర్కొంది. అత్యం త కీలక దశలో నిధులు సమకూర్చడంతో పాటు యాజమాన్య బాధ్యతలు కూడా చేపట్టడం ద్వారా కేటీఎం భవిష్యత్తును నిర్దేశించగల శక్తిగా బజాజ్ నిలుస్తుందని కంపెనీ తెలిపింది.




# సరికొత్త రికార్డు స్థాయికి బిట్‌కాయిన్ ధర..



బిట్‌కాయిన్ సరికొత్త రికార్డ్ బ్రేక్ చేసింది. జనవరి 2025 తర్వాత మరోసారి ఆల్ టైమ్ గరిష్ట స్థాయికి చేరుకుంది. ఈ క్రమంలో మే 22, 2025న ప్రపంచంలోనే అతిపెద్ద క్రిప్టోకరెన్సీ అయిన బిట్‌కాయిన్ 2 శాతం పెరిగిపోయి సరికొత్త గరిష్టానికి చేరింది. ఈ వారం బిట్‌కాయిన్ సరికొత్త సృష్టించింది. ఈ క్రమంలో బిట్‌కాయిన్ ధర మొదటిసారిగా వి110,000 (రూ.91 లక్షలకు పైగా) స్థాయికి చేరుకుంది. ఆసియా మార్కెట్లలో గురువారం ఉదయం ట్రేడింగ్ సమయంలో బిట్‌కాయిన్ 2.2% వరకు పెరిగి రికార్డ్ స్థాయిని తాకింది. అమెరికాలో స్టేబుల్‌కాయిన్ బిల్లు గురించి అంచనాలు పెరిగిన నేపథ్యంలో ఈ బూమ్ వచ్చింది. ఇది క్రిప్టోకరెన్సీకి కొత్త నియమాలను సృష్టిస్తుందని నమ్ముతున్నారు. ఎక్స్ఛేంజ్‌లో వ్యాపారులు కొనుగోలు చేసిన కాల్ ఆప్షన్‌లలో, అత్యధిక ఓపెన్ ఇంటరెస్ట్ %వి110,000, వి120,000, వి%300,000 స్థాయిలో ఉన్నాయి. ఈ ఎంపికలన్నీ జూన్ 27తో ముగిసిపోతాయి. ఈ క్రమంలో బిట్‌కాయిన్ మరింత పెరుగుతుందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. మైఖేల్ సాయిలర్‌తో అనుబంధించబడిన స్ట్రాటజీ అనే కంపెనీ ఇప్పటివరకు %వి%50 బిలియన్ల (రూ.4 లక్షల కోట్లకు పైగా) విలువైన బిట్‌కాయిన్‌లను కొనుగోలు చేసింది. ఇది కాకుండా, కన్వర్టిబుల్ బాండ్లు, ప్రిఫర్డ్ స్టాక్స్ వంటి అనేక కొత్త టెక్ కంపెనీలు కూడా వివిధ మార్గాల్లో బిట్‌కాయిన్‌లను సేకరిస్తున్నాయి. కాంటర్ ఫిట్జ్‌గెరాల్డ్ యూనిట్ అయిన టెథర్ హెూల్డింగ్స్, సాఫ్ట్‌బ్యాంక్ గ్రూప్ కలిసి ట్వంటీ వన్ క్యాపిటల్ ఇంక్ అనే కొత్త కంపెనీని ఏర్పాటు చేశాయి. ఇవి బిట్‌కాయిన్ ట్రెజరీపై పని చేస్తాయి. దీంతో పాటు, వివేక్ రామస్వామి కంపెనీ స్ట్రైవ్ ఎంటర్‌ప్రైజెస్ కూడా నాస్‌డాక్ అసెట్ ఎంటిటీస్ ఇంక్‌లో జాబితా చేయబడింది.

ఈ క్రమంలో జనవరి, ఏప్రిల్ మధ్య జరిగిన బిట్‌కాయిన్ మునుపటి క్షీణతను తాకిందని ×+ విశ్లేషకుడు టోనీ సైకామోర్ అన్నారు. నిజానికి అది ఒక దిద్దుబాటని, మాంద్యం కాదని అన్నారు. కానీ ఇప్పుడు బిట్‌కాయిన్ వి110,000పైన నిలదొక్కుకుంటే, తదుపరి లక్ష్యం వి 125,000 చేరుకుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. బిట్‌కాయిన్ ధరలలో నిరంతర పెరుగుదల స్టేబుల్‌కాయిన్ చట్టంపై అంచనాలు, పెద్ద కంపెనీల నుంచి క్రిప్టో మార్కెట్ ఆసక్తి మరోసారి బుల్లిష్ మోడ్‌లోకి తీసుకొచ్చింది. ఈ క్రమంలో రాబోయే వారాల్లో బిట్‌కాయిన్ ధరలు మరింత పెరుగుతాయని ఆయా వర్గాలు భావిస్తున్నాయి. ఇదే సమయంలో Ethereum, Solana, Litecoin, Cardano వంటి ఇతర కాయిన్‌లు కూడా పెరుగుదలను నమదు చేశాయి.

## గింజలు చిన్నవిగా ఉన్నా.. తింటే మాత్రం మస్తు లాభాలు ..!



చియా విత్తనాలు చిన్నవిగా కనిపించినా వాటిలో ఉన్న పోషక పదార్థాలు ఎంతో శక్తివంతంగా ఉంటాయి. మామూలుగా వీటిని ఉదయాన్నే తీసుకునే అలవాటు చాలా మందికి ఉంటుంది. కానీ రాత్రి నిద్రించే ముందు వీటిని తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు అద్భుతంగా ఉంటాయి. చియా గింజల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. రాత్రి తీసుకునే ఆహారం సరిగ్గా జీర్ణమయ్యేలా ఇవి సహాయపడతాయి. జీర్ణక్రియను మెరుగుపరచడం ద్వారా కాలేయం ఉదయం సజావుగా పనిచేయడానికి తోడ్పడుతుంది. మలబద్ధకంతో బాధపడే వారికి చియా గింజలు ఉపశమనం ఇవ్వగలవు. చియా గింజలు నీటిలో నానబెట్టిన తర్వాత దాదాపు పది రెట్లు పెరిగి జెల్ లా మారతాయి. ఇవి కడుపు నిండిన భావనను కలిగిస్తాయి. ఫలితంగా రాత్రి వేళ ఎక్కువగా తినకుండా నియంత్రించవచ్చు. తక్కువగా తినడమే కాదు ఆరోగ్యాన్ని కూడా కాపాడటంలో ఇవి మంచి సహాయంగా ఉంటాయి. నానబెట్టిన చియా గింజలు నీటిని నిలిపి ఉంచే శక్తి కలిగి ఉంటాయి. శరీరం నిద్రలో ఉండగా నీరు కోల్పోకుండా రక్షిస్తాయి. ముఖ్యంగా వేసవిలో ఇవి ఎక్కువ ఉపయోగపడతాయి. రాత్రి చియా గింజలు తీసుకుంటే శరీరం హైడ్రేటెడ్ గా ఉండి ఉదయం తాజా భావన కలుగుతుంది. చియా విత్తనాల్లో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, కాల్షియం, మెగ్నీషియం, ప్రోటీన్లు వంటి అనేక శక్తివంతమైన పోషకాలు ఉంటాయి. ఇవి శరీరాన్ని శక్తివంతంగా ఉంచడంతో పాటు ఎముకలకు బలాన్ని అందిస్తాయి. రాత్రి తీసుకుంటే ఈ పోషకాలు నిద్ర సమయంలో శరీరంలో నెమ్మదిగా విడుదలవుతూ పని చేస్తాయి. ఈ విత్తనాల్లో ట్రిప్టోఫాన్ అనే అమైనో యాసిడ్ ఉంటుంది. ఇది శరీరంలో సెరోటోనిన్, మెలటోనిన్ అనే హార్మోన్లను ఉత్పత్తి చేసే ప్రక్రియను వేగవంతం చేస్తుంది. ఇది నిద్ర బాగా రావడానికి సహాయపడుతుంది. నిద్రలేమితో బాధపడే వారు ఈ చియా గింజలను తినడం వల్ల మంచి నిద్ర అనుభవించగలుగుతారు. చియా విత్తనాలు తిన్న తర్వాత శక్తిని క్రమంగా విడుదల చేస్తాయి. ఈ ప్రక్రియ వల్ల రాత్రంతా గ్లూకోజ్ స్థాయిలు స్థిరంగా ఉంటాయి. ఇది ముఖ్యంగా డయాబెటిస్ ఉన్నవారికి బాగా ఉపయోగపడుతుంది. బ్లడ్ షుగర్ లెవెల్స్ అకస్మాత్తుగా మారకుండా నియంత్రణలో ఉంచేందుకు ఇది సహాయపడుతుంది. చియా గింజలు చిన్నగా కనిపించినా వాటిలో ఉన్న శక్తి చాలా ఎక్కువ. రాత్రి వేళ నానబెట్టిన చియా గింజలను తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయి. ఇది నిద్రకు తోడ్పడటమే కాకుండా జీర్ణక్రియను మెరుగుపరిచి, ఎక్కువగా తినే అలవాటు తగ్గిస్తుంది. శరీరాన్ని తేమగా ఉంచుతుంది.

## స్వీట్లు తిన్న తర్వాత నీళ్లు తాగే అలవాటు ఉందా?



స్వీట్స్ అంటే ఎవరికి ఇష్టం ఉండదు చెప్పండి.. దాదాపు ప్రతి ఒక్కరూ తీపి రుచులు ఆస్వాదించేవారే. అయితే మనలో చాలా మంది స్వీట్స్ తిన్న తర్వాత, వెంటనే నీళ్ళు తాగుతారు. ఇది దాదాపు అందరికీ ఉండే అలవాటు. స్వీట్స్ అంటే ఎవరికి ఇష్టం ఉండదు చెప్పండి.. దాదాపు ప్రతి ఒక్కరూ తీపి రుచులు ఆస్వాదించేవారే. అయితే మనలో చాలా మంది స్వీట్స్ తిన్న తర్వాత, వెంటనే నీళ్ళు తాగుతారు. ఇది దాదాపు అందరికీ ఉండే అలవాటు. కానీ ఇలా స్వీట్లు తిన్న తర్వాత నీళ్లు తాగితే ఒంట్లో ఏమి జరుగుతుందో తెలుసా? ఒక్క మాటలో చెప్పాలంటే స్వీట్లు తిన్న తర్వాత వెంటనే నీళ్లు తాగడం ఆరోగ్యానికి అంత మంచిది కాదు. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. స్వీట్లు తినడం వల్ల శరీరంలో చక్కెర పరిమాణం త్వరగా పెరుగుతుంది. దీనిని షుగర్ స్పైక్ అంటారు. ఇది రక్తంలో చక్కెర సమస్యలతో బాధపడేవారికే మంచిది కాదు. అదే స్వీట్లు తిన్న తర్వాత నీరు త్రాగడం వల్ల ఈ చక్కెర స్పైక్ సమస్య మరింత అధికంగా ఉంటుంది. నిజానికి, ఏ రకమైన ఆహారాన్ని అయినా సులభంగా జీర్ణం చేసుకోవడానికి నీరు సహాయపడుతుంది. అందుకే తీపి పదార్థాలు సరిగ్గా జీర్ణం కావడానికి వాటిని తినడానికి ముందు లేదా తర్వాత నీరు త్రాగడం చాలా ముఖ్యం. స్వీట్లు తిన్నప్పుడల్లా దంత బ్యాక్టీరియా మరింత చురుగ్గా మారుతుంది. అందుకే స్వీట్లు తిన్న కాసేపటి తర్వాత నీళ్లు తాగడం వల్ల ఆ బ్యాక్టీరియా తొలగిపోతుంది. కేవలం స్వీట్లు మాత్రమే కాదు, ఏదైనా ఆహారం తిన్న అరగంట, గంట తర్వాత క్రమం తప్పకుండా నీరు త్రాగడం చాలా ముఖ్యం. అప్పుడు దంతాల ఆరోగ్యం బాగుంటుంది. దంత సమస్యలు ఉన్నవారు క్రమం తప్పకుండా దంతవైద్యుడిని సంప్రదించాలి. దంత సమస్యలను నివారించడానికి స్వీట్లు తినకపోవడమే మంచిది.

## బరువు తగ్గాలంటే వాకింగ్, మైండ్ ఫ్రెష్ కావాలంటే యోగా..!



మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే.. ప్రతి ఒక్కరూ రోజూ కొంతసేపు శారీరక కదలికలు చేయడం అవసరం. అందులో ముఖ్యంగా వాకింగ్, యోగాసనాలు మన ఆరోగ్యాన్ని మెరుగుపరిచే రెండు ప్రముఖ మార్గాలు. వాకింగ్ అనేది ప్రత్యేకంగా నేర్చుకోవాల్సిన అవసరం లేని.. అందరూ సులభంగా చేయగలిగే వ్యాయామం. ఇది మన రోజువారీ జీవితంలో సాధారణంగా చేసే పనే అయినా.. దీనివల్ల ఆరోగ్యానికి చాలా లాభాలు ఉన్నాయి. ఉదయం సాయంత్రం కనీసం 30 నిమిషాలు నడిచే అలవాటు చేసుకుంటే.. శరీరంలో రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ముఖ్యంగా గుండె సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదాన్ని తగ్గించడంలో ఇది చాలా ఉపయోగపడుతుంది. యోగా అనేది కేవలం శరీరానికి మాత్రమే కాదు.. మనసుకు కూడా శాంతిని ఇవ్వగల శక్తివంతమైన సాధన. ఇది భారతదేశంలో ప్రాచీనకాలం నుంచి ఉన్న ప్రత్యేకమైన పద్ధతి. కొన్ని సంవత్సరాల క్రితం ఐక్యరాజ్యసమితి యోగాకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఇచ్చింది. యోగా చేసేటప్పుడు మన శరీరంలోని ఒత్తిడి తగ్గుతుంది అని శాస్త్రవేత్తలూ చెప్పారు. యోగా ద్వారా ప్రాణాయామం, ధ్యానం వంటి విధానాలు మనకు మనశ్శాంతిని అందిస్తాయి. ప్రతి రోజు కొద్దిసేపు వాకింగ్ చేయడం అలవాటు చేసుకుంటే శరీర బరువు తగ్గించడం సులభంగా చేయవచ్చు. నడక వలన శరీరంలో పేరుకుపోయిన అదనపు కేలరీలు త్వరగా ఖర్చవుతాయి. అలాగే నడకతో మెటాబాలిజం మెరుగవుతుంది. అంటే మనం తిన్న ఆహారం బాగా జీర్ణమవుతుంది. నడక వల్ల షుగర్, బీపీ, గుండె సంబంధిత సమస్యలను కూడా కంట్రోల్ చేయడం సులభమవుతుంది.యోగాసనాలు శరీరాన్ని నిశ్చలంగా ఉంచడమే కాదు.. వాకింగ్ ప్రతి ఒక్కరూ ఏ వయసులో ఉన్నా సులభంగా చేయగలిగే సాధారణ వ్యాయామం. ఇది శరీరానికి ఎక్కువ శ్రమ లేకుండా మంచి ప్రయోజనాలను ఇస్తుంది. యోగాను చేయాలంటే కొంత శిక్షణ అవసరం అయినా.. ఎవరు కావాలన్నా అభ్యాసం చేయవచ్చు. ప్రత్యేకంగా మనశ్శాంతిని కోరేవారు యోగా చేయడం మంచిది. ప్రతిరోజూ కొంతసేపు నడక, కొంతసేపు యోగా చేస్తే శరీరానికి, మనసుకు పూర్తి ఆరోగ్యం లభిస్తుంది. వాకింగ్, యోగా రెండూ మన ఆరోగ్యాన్ని కాపాడే అద్భుత మార్గాలు. నడక శరీరాన్ని చురుకుగా ఉంచితే.. యోగా మనస్సును ప్రశాంతంగా ఉంచుతుంది.

# ఆర్‌సీబీ ఫ్యాన్స్‌కు గుడ్‌న్యూస్..



ఐపీఎల్ ప్లే-ఆఫ్‌లకు అందుబాటులో లేకపోవడంతో ఇంగ్లాండ్ బ్యాట్స్‌మన్ జాకబ్ బెథెల్ స్థానంలో న్యూజిలాండ్ ఆటగాడు టిమ్ సీఫెర్ట్‌ను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు గురువారం జట్టులోకి తీసుకుంది. అదనంగా, జట్టు కెప్టెన్ రజత్ పూర్తిగా ఫిట్‌గా ఉన్నారని కోచ్ అధికారికంగా ప్రకటించాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 ఇప్పుడు ప్లేఆఫ్ దశ వైపు కదులుతోంది. లీగ్‌లో ఇంకా 7 మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. కానీ నాలుగు ప్లేఆఫ్ జట్లు ఇప్పటికే ప్లేఆఫ్‌కు అర్హత సాధించాయి. ఈ సంవత్సరం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్, పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్ టాప్ 4 జట్లు. కానీ, ప్లేఆఫ్‌లు దగ్గర పడుతున్న తరుణంలో, బెంగళూరుకు రెండు శుభవార్తలు అందాయి. ఐపీఎల్ ప్లేఆఫ్‌లకు అందుబాటులో లేని ఇంగ్లాండ్ బ్యాట్స్‌మన్ జాకబ్ బెథెల్ స్థానంలో న్యూజిలాండ్‌కు చెందిన టిమ్ సీఫెర్ట్‌ను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు గురువారం ఎంపిక చేసింది. అంతేకాకుండా, జట్టు కెప్టెన్ రజత్ పటాధర్ పూర్తిగా ఫిట్‌గా ఉన్నాడని, సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగే ఈరోజు మ్యాచ్‌లో రజత్ కూడా మైదానంలో ఉండటం ఖాయం అని కోచ్ అధికారికంగా ప్రకటించాడు. రజత్ పాటిదార్ నాయకత్వంలో, ఆర్‌సీబీ ఇప్పటివరకు అద్భుతంగా రాణించింది. ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించింది. అయితే, చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రజత్ వేలికి గాయమైంది. ఆ తరువాత, అతను పోటీలో పాల్గొనడంపై సందేహాలు ఉన్నాయి. కానీ, ఇప్పుడు జట్టు కోచ్ ఆండీ ఫ్లవర్ మాట్లాడుతూ రజత్ పూర్తిగా ఫిట్‌గా ఉన్నాడని చెప్పుకొచ్చాడు. "ఐపీఎల్ విరామం గురించి మేం ఆందోళన చెందడం లేదు. జట్టు సీజన్ అంతటా కష్టపడి పనిచేసింది. ఇప్పటివరకు అద్భుతంగా ప్రదర్శన ఇచ్చింది. ఈ విరామం కొంతమంది ఆటగాళ్లకు ఫిట్‌గా ఉండటానికి అవకాశం ఇచ్చింది. మే 17న జరగాల్సిన ఆర్‌సిబి, కోల్‌కతా నైట్ రైడర్స్ మధ్య జరిగిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దు చేశారు. ఇది విరామాన్ని మరింత పొడిగించింది. ఇప్పుడు రజత్ పాటిదార్ బ్యాటింగ్‌కు ఫిట్‌గా ఉన్నాడు. ఇది మంచిది. ఓపెనర్ ఫిల్ సాల్ట్ కూడా అనారోగ్యంతో ఉన్నాడు. కానీ, బ్రేక్ సమయంలో ఫిట్‌గా ఉండటానికి అవకాశం వచ్చింది. ఇప్పుడు వారు పూర్తిగా ఫ్రెష్‌గా ఉన్నారు. ఆడటానికి సిద్ధంగా ఉన్నారు" అని అతను చెప్పుకొచ్చాడు. ఆర్‌సీబీ ఇప్పుడు మిగిలిన అన్ని మ్యాచ్‌లను వారి సొంత మైదానానికి దూరంగా ఆడాలి. ఈ సవాలుకు జట్టు సిద్ధంగా ఉందని కోచ్ చెప్పుకొచ్చాడు. బెంగళూరులో వర్షం కారణంగా, సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మ్యాచ్ లక్నోలో జరుగుతోంది. బెంగళూరులో మ్యాచ్ ఆడకపోవడం మాకు నిరాశ కలిగించిందని ఆయన అన్నారు. "ఇతర మైదానాల్లో మా రికార్డు అద్భుతంగా ఉంది. హైదరాబాద్‌పై జట్టు బాగా ఆడుతుందని మేం ఆశిస్తున్నాం" అని తెలిపాడు.

## ఆత్మవిశ్వాసంతో హైదరాబాద్..



ఇప్పటికే ప్లేఆఫ్ రేసు నుంచి నిష్క్రమించిన సన్‌రైజర్స్ హైదరాబాద్ మిగిలిన రెండు మ్యాచుల్లోనూ గెలిచి పాయింట్ల పట్టికలో మెరుగైన స్థానంలో నిలవాలని భావిస్తోంది. లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన కిందటి మ్యాచ్‌లో విజయం సాధించడం హైదరాబాద్‌కు కలిసి వచ్చే అంశంగా చెప్పాలి. బెంగళూరుతో జరిగే మ్యాచ్‌లో ఆత్మవిశ్వాసంతో దిగేందుకు ఈ గెలుపు దోహదం చేస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. బెంగళూరు ఇప్పటికే నాకౌట్ బెర్త్‌ను సొంతం చేసుకుంది. హైదరాబాద్‌పై కూడా గెలిచి పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకోవాలని భావిస్తోంది. రెండు జట్లలోనూ ప్రతిభావంతులైన ఆటగాళ్లు ఉండడంతో పోరు ఆసక్తికరంగా సాగడం ఖాయం. లక్నోతో జరిగిన మ్యాచ్‌లో విధ్వంసక ఇన్నింగ్స్‌తో చెలరేగిన యువ ఓపెనర్ అభిషేక్ శర్మపై అందరి కళ్లు నిలిచాయి. ఈ మ్యాచ్‌లో కూడా చెలరేగేందుకు సిద్ధమయ్యాడు. ఒంటిచేత్తో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేసే సత్తా కలిగిన అభిషేక్ చెలరేగితే సన్‌రైజర్స్‌కు ఎదురే ఉండదు. కిందటి మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ కూడా మెరుగైన బ్యాటింగ్‌ను కనబరిచాడు. ఇది కూడా జట్టుకు కలిసి వచ్చే అంశంగా చెప్పాలి. ఇషాన్, అభిషేక్‌లు చెలరేగితే హైదరాబాద్‌కు భారీ స్కోరు ఖాయం. హెన్రిచ్ క్లాసెన్, అనికేత్ వర్మ, నితీశ్ కుమార్ రెడ్డి, కెప్టెన్ కమిన్స్ తదితరులతో హైదరాబాద్ బ్యాటింగ్ బలంగా ఉంది. లక్నో మ్యాచ్‌లో రిటైర్‌హర్ట్‌గా వెనుదిరిగిన ఆల్‌రౌండర్ కమింది మెండిస్ ఈ మ్యాచ్‌లో ఆడతాడా లేదా అనేది చెప్పలేం. బౌలింగ్ కూడా హైదరాబాద్ బాగానే ఉంది. కిందటి మ్యాచ్‌లో ఇషాన్ మలింగ మెరుగైన బౌలింగ్‌తో ఆకట్టుకున్నాడు. ఈసారి కూడా సత్తా చాటేందుకు సిద్ధమయ్యాడు. మరోవైపు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఈ మ్యాచ్‌కు సమరోత్సాహంతో సిద్ధమైంది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో జట్టు సమతూకంగా ఉంది. ఒంటిచేత్తో మ్యాచ్ ఫలితాన్ని తారుమారు చేసే బ్యాటర్లు, బౌలర్లకు జట్టులో కొదవలేదు. విరాట్ కోహ్లి, రజత్ పటిదార్, జితేశ్ శర్మ, ఫిల్ సాల్ట్, టిమ్ డేవిడ్ తదితరులతో జట్టు బలంగా ఉంది. ఈ మ్యాచ్‌లో కూడా గెలిచి రానున్న ప్లేఆఫ్ మ్యాచ్‌లకు ఆత్మవిశ్వాసంతో సిద్ధం కావాలని బెంగళూరు భావిస్తోంది.

## గోల్డ్ లవర్స్ ఇక కొనేసేయండి..

బంగారం ధర తగ్గిందోచ్..?



గోల్డ్ ధరలు భారీగా పెరుగుతూపోగా.. నిన్న అనగా బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. మరి హైదరాబాద్‌లో ఇవాల్టి బంగారం ధరలు ఎలా ఉన్నాయంటే.. ఆ ధరలు ఇప్పుడు ఈ స్టోరీలో ఇప్పుడు తెలుసుకుందామా. గోల్డ్ లవర్స్ ఇది వినండి.. గత కొద్దిరోజులుగా బంగారం ధరలు దోబూచులాడుతున్నాయ్. కొద్దిరోజులు బంగారం ధరలు భారీగా పెరుగుతూపోతుంటే.. మరికొద్ది రోజులు తగ్గుముఖం పడుతున్నాయి. వరుసగా రెండు రోజులు రూ. 2650 మేరకు స్వచ్ఛమైన బంగారం ధర.. నిన్న(గురువారం) స్వల్పంగా తగ్గుముఖం పట్టింది. 24 క్యారెట్ల బంగారం ధర రూ. 350 మేరకు తగ్గితే.. 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ. 380 మేరకు తగ్గింది. అటు వెండి ధరలు కూడా బంగారం బాటలోనే పయణిస్తున్నాయి. సిల్వర్ రేట్లు భారీగా తగ్గాయి. చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 97,530గా ఉండగా.. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 89,400గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 89,400గా ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 97,530గా ఉంది. అటు హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం నగరాల్లో 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 97,530గా ఉండగా.. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 89,400గా ఉంది. బంగారం బాటలోనే వెండి ధరలు భారీగా తగ్గాయి. గత రెండు రోజులుగా సుమారు రూ. 4 వేల మేరకు పెరిగిన వెండి ధర.. నిన్న(గురువారం) రూ. 1000 మేరకు తగ్గింది. ముంబై, ఢిల్లీ, కోల్‌కతా నగరాల్లో కేజీ వెండి ధర రూ. లక్ష ఉండగా.. చెన్నై, హైదరబాద్, కేరళ, విజయవాడ, విశాఖపట్నంలో కిలో వెండి రూ. 1,11,000గా ఉంది.

## లాభాల్లో ట్రేడవుతున్న దేశీయ స్టాక్ మార్కెట్లు




దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు శుక్రవారం ఫ్లాట్‌గా ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ సంకేతాల నడుమ మదుపర్లు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. దీంతో ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు ప్రధాన షేర్లలో కొనుగోళ్ల అండతో ప్రస్తుతం లాభాల్లో ట్రేడవుతున్నాయి. ఉదయం 9 గంటల 27 నిముషాల సమయంలో సెన్సెక్స్ 235 పాయింట్ల లాభంతో 81,251 వద్ద ట్రేడవుతుండగా.. నిఫ్టీ 114 పాయింట్ల లాభంతో 24,728 వద్ద ఉన్నాయి. సెన్సెక్స్‌లోని 30 షేర్లలో ఎటర్నల్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఐటీసీ, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఫిన్‌సర్వ్, అల్ట్రాటెక్ సిమెంట్, టెక్ మహీంద్రా, నెస్లే ఇండియా, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్ లాంటి షేర్లు లాభాల్లో ట్రేడవుతున్నాయి. సన్ ఫార్మా, ఐసీఐసీఐ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా (ఎంఅండ్ఎం), టైటాన్ షేర్లు నష్టాల్లో కదలాడుతున్నాయి.

## లక్నో చేతిలో గుజరాత్ ఓటమి..



మే 22, గురువారం, నరేంద్ర మోడీ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్‌తో లక్నో సూపర్ జెయింట్స్ తలపడింది. రిషబ్ పంత్ నేతృత్వంలోని జట్టు గుజరాత్‌ని 33 పరుగుల తేడాతో ఓడించింది. అయితే, గుజరాత్ ఇప్పటికే ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించినందున ఈ మ్యాచ్ లక్నోకు కాస్త ఊరటనిచ్చేదిగా మారింది. కానీ ఓటమి శుభ్‌మాన్ గిల్ నేతృత్వంలోని జట్టును దెబ్బతీస్తుంది. ఎందుకంటే, పాయింట్ల పట్టికలో టాప్ 2లో కొనసాగే అవకాశాలను దెబ్బతీస్తుంది.ప్రస్తుతం గుజరాత్ టైటాన్స్ 13 మ్యాచ్‌ల్లో 18 పాయింట్లతో పట్టికలో అగ్రస్థానంలో ఉంది. చెన్నై సూపర్ కింగ్స్‌తో చివరి మ్యాచ్ మిగిలే ఉంది. అయితే, ఓటమి ఇతర జట్లకు, ముఖ్యంగా ముంబై ఇండియన్స్‌కు సానుకూల సంకేతంలా మారింది. టాప్ 2లో నిలిచే రేసులో గుజరాత్ 18 పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా, ఆర్‌సీబీ 12 మ్యాచ్‌ల్లో 17 పాయింట్లతో 2వ స్థానంలో ఉంది. అదే సమయంలో, పంజాబ్ 12 మ్యాచ్‌ల్లో 17 పాయింట్లతో 3వ స్థానంలో, ముంబై 13 మ్యాచ్‌ల్లో 16 పాయింట్లతో చివరి స్థానంలో ఉన్నాయి. ముఖ్యంగా, గుజరాత్ ఓటమితో, ముంబై ఇండియన్స్ పట్టికలో అగ్రస్థానంలో నిలిచే అవకాశం తెరుచుకుంటుంది. ముంబైకి ఒక మ్యాచ్ మాత్రమే మిగిలి ఉంది. గరిష్టంగా, ముంబై 18 పాయింట్లతో ముగించవచ్చు. ముంబై జట్టు పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉండాలంటే, పంజాబ్ కింగ్స్‌తో జరిగే చివరి గ్రూప్ దశ మ్యాచ్‌లో గెలిచి 18 పాయింట్లను సాధించాల్సి ఉంటుంది. ఇంకా, హార్దిక్ పాండ్యా నేతృత్వంలోని జట్టు బెంగళూరు జట్టు తమ మిగిలిన రెండు మ్యాచ్‌లను ఓడిస్తే, చెన్నై తమ చివరి మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌ను ఓడిస్తే.. అప్పుడు అగ్రస్థానంలో నిలుస్తుంది.

## అదరగొడుతున్న ముంబయి ఇండియన్స్



ఐపిఎల్ సీజన్ 2025 లో ముంబై ఇండియన్స్ అసాధారణ ఆటతో ప్లేఆఫ్ బె ర్త్‌ను సొంతం చేసుకుంది. తొలి నాలుగు మ్యాచుల్లో మూడింటిలో పరాజయం పాలైన ముంబై ఆ తర్వాత అనూహ్యంగా పుంజుకుంది. అందరి అంచనాలు తారుమారు చేస్తూ ఏకంగా ప్లేఆఫ్‌కు దూసుకెళ్లింది. ఆరంభ మ్యాచుల్లో ముంబై ఆటను చూసిన వారికి హా ర్దిక్ సేన ముందుకు వెళ్లడం కష్టమేనని అనిపించింది. వరుస ఓటములతో జట్టు డీలా పడిపోయింది. ఇ లాంటి స్థితిలో జట్టు పని అయిపోయిందని విశ్లేషకు లు సయితం అంచనాకు వచ్చారు. అయితే ముంబై మాత్రం ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా ఒక్కో మ్యాచ్‌లో గెలుస్తూ మళ్లీ గాడిలో పడింది. హార్దిక్ పాం డ్య అద్భుత కెప్టెన్సీకి అనుభవజ్ఞులు రోహిత్ శర్మ, బుమ్రా, సూర్యకుమార్ యాదవ్ సలహాలు, సూచనలు తోడు కావడంతో ముంబై మళ్లీ పూర్వం సంతరించుకుంది. వరుస విజయాలతో ప్రత్యర్థి జట్లను హ డలెత్తింది. వరుసగా ఐదు మ్యాచుల్లో గెలిచి పెను ప్ర కంపనలు సృష్టించింది. ముంబైని ఓడించేందుకు ఇత ర జట్లు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. రోహిత్ శ ర్మ, రికెల్టన్‌లు దాదాపు ప్రతి మ్యాచ్‌లోనూ జట్టుకు శుభారంభం అందించారు. రోహిత్ ఫామ్‌లోకి రావ డం ముంబైకి కలిసి వచ్చిన అంశంగా మారింది. రో హిత్, సూర్యకుమార్ యాదవ్‌లు అద్భుత బ్యాటింగ్ తో జట్టుకు అండగా నిలిచారు. ఇద్దరు కీలక ఇన్నింగ్స్‌లు ఆడుతూ జట్టు విజయంలో ముఖ్య భూమిక పోషించారు. రికెల్టన్ కూడా రోహిత్‌కు మంచి సహకారం అందించాడు. ఈ ముగ్గురు నిలకడగా ఆడడం తో ముంబై బ్యాటింగ్ పటిష్టంగా మారింది. వీరికి తో డు నమన్‌ధిర్, తిలక్‌వర్మ, కెప్టెన్ హార్దిక్ పాండ్య, విల్‌జాక్స్ తదితరులు కూడా తమతమ బ్యాట్‌లను ఝులిపిస్తూ జట్టును ఆదుకున్నారు.

## దుమారం రేపుతోన్న పంత్, గిల్ షేక్ హ్యాండ్ వ్యవహారం..



పంత్‌ను విస్మరించడంపై చాలా మంది వినియోగదారులు తీవ్రంగా కామెంట్లు చేస్తున్నారు. మరికొందరు ఇది ఇద్దరు భారత సహచరుల మధ్య స్నేహపూర్వక పరిహాసమని సూచించారు. దీనిపై సోషల్ మీడియాలో తీవ్రమైన చర్చలు జరుగుతున్నాయి. సోషల్ మీడియాలో కొన్నిసార్లు చిన్న విషయాలు కూడా పెద్ద చర్చకు దారితీస్తాయి. భారత యువ క్రికెటర్, గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ విషయంలోనూ ఇలాంటిదే జరిగింది. గుజరాత్, లక్నో మ్యాచ్ అనంతరం లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషభ్ పంత్‌తో గిల్ కరచాలనం చేసిన తీరు పలువురు అభిమానులకు నచ్చలేదు. పంత్‌ను గిల్ ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేశాడని, ఇది అహంకారపూరిత చర్య అని కొందరు సోషల్ మీడియా వేదికగా విమర్శలు గుప్పించారు. ఈ సంఘటనతో ఇంటర్నెట్‌లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. గురువారం అహ్మదాబాద్‌లో గుజరాత్ టైటాన్స్‌పై 33 పరుగుల తేడాతో విజయం సాధించి, వరుసగా 4 నాలుగు మ్యాచ్‌ల ఓటములకు తెరదించింది లక్నో సూపర్ జెయింట్స్. లక్నో విజయానికి హీరోగా సెంచరీ హీరో మాచెల్ మార్ష్ నిలిచాడు. ఈ మ్యాచ్ మార్ష్, లక్నోకు బాగా కలిసొచ్చినప్పటికీ, మ్యాచ్ తర్వాత శుభ్‌మాన్ గిల్, రిషబ్ పంత్ మధ్య జరిగిన కొద్దిపాటి వాగ్వాదం సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షించింది. కొన్ని సెకన్ల పాటు కొనసాగిన జరిగిన ఈ సీన్‌లో.. గిల్ ఆచారం ప్రకారం కరచాలనం చేస్తున్న సమయంలో పంత్‌ను దాటి నడిచినట్లు కనిపించాడు. లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ కొన్ని మాటలు మాట్లాడటానికి ఆసక్తిగా ఉన్నట్లు కనిపించాడు. గిల్ వేగంగా తదుపరి ఆటగాడి వైపు కదిలాడు. పంత్ తన వైపు తిరిగి చూడమని ప్రేరేపించాడని వీడియోలో తెలుస్తోంది.ఈ క్రమంలో పంత్‌ను విస్మరించడంపై చాలా మంది వినియోగదారులు తీవ్రంగా కామెంట్లు చేస్తున్నారు. మరికొందరు ఇది ఇద్దరు భారత సహచరుల మధ్య స్నేహపూర్వక పరిహాసమని సూచించారు. దీనిపై సోషల్ మీడియాలో తీవ్రమైన చర్చలు జరుగుతున్నాయి. రషీద్ ఖాన్ బౌలింగ్‌లో ఒకే ఓవర్‌లో రెండు సిక్సర్లు, మూడు బౌండరీలతో 64 బంతుల్లో 117 పరుగులు చేసిన మార్ష్ లక్నోను 235/2కి చేర్చాడు. నికోలస్ పూరన్ 27 బంతుల్లో అజేయంగా 56 పరుగులు చేసి అండగా నిలిచాడు. సమాధానంగా, గుజరాత్ జట్టు ఛేదనలో చతికిలపడింది. అవేష్ ఖాన్ 4-6-6-4 గుజరాత్‌ను భయపెట్టాడు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# సందీప్ వంగా చేసింది ముమ్మాటికీ రైటే



బాలీవుడ్ మార్కెట్ కోసమో లేదా తెలుగులో సరైన ఆప్షన్ లేకపోవడమో హిందీ హీరోయిన్లను తీసుకోవడం టాలీవుడ్ లో ఎప్పటి నుంచో జరుగుతున్నదే. ఇది తప్పేం కాదు. కాకపోతే వాళ్ళ గొంతెమ్మ కోరికలను నెరవేర్చుకుంటూ పోవడం వల్ల నిర్మాతల మీద విపరీతమైన భారం పడిన సందర్భాలు బోలెడున్నాయి. చాలా మటుకు అవి బయటికి రాలేదు. ఎందుకొచ్చిన తలనెప్పి లెమ్మని ఊరుకున్న ప్రొడ్యూసర్లే ఎక్కువ. కానీ సందీప్ రెడ్డి వంగా నేనా తరహా కాదని నిరూపిస్తున్నారు. ప్రభాస్ స్పిరిట్ నుంచి దీపికా పదుకునేని తప్పించారనే వార్త నిన్న రాత్రి నుంచి సోషల్ మీడియాని ఊపేస్తోంది. కారణాలు వింటే సందీపే రైటంటారు. ఇన్ సైడ్ రిపోర్ట్స్ ప్రకారం దీపికా పదుకునే స్పిరిట్ టీమ్ ముందు చాలా డిమాండ్స్ పెట్టిందట. రోజు ఆరుగంటలకు మించి పని చేయకపోవడం, వంద రోజుల్లోనే తన పార్ట్ మొత్తం పూర్తి చేయాలని చెప్పడం, ఒకవేళ అంతకన్నా ఎక్కువైతే భారీ మొత్తంలో పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేయడం, తనతో పాటు వ్యక్తిగత స్టాఫ్ కు ముంబై నుంచి షూటింగ్ జరుగుతున్న ప్రాంతాలకు సంబంధించిన విపరీతమైన ఖర్చులు వగైరా ఇలా పెద్ద లిస్టు పెట్టిందట. దీంతో ఇదంతా జరిగే పని కాదని భావించిన సందీప్ వంగా వెంటనే ఆమెతో కాంట్రాక్ట్ రద్దు చేసుకుని కొత్త ఆప్షన్ చూసే పనిలో పడ్డారని అంతర్గత సమాచారం. నిజానికి సందీప్ వంగా కొత్త మొహాలకు ప్రాధాన్యం ఇస్తాడు. అర్జున్ రెడ్డిలో చేసింది అదే. కానీ కబీర్ సింగ్, యానిమల్ హిందీ సినిమాలు కావడంతో ఇమేజ్ ఉన్న కియారా అద్వానీ, రష్మిక మందన్నను తీసుకున్నాడు. స్పిరిట్ కి సైతం అదే ఫాలో అవ్వాలని అనుకున్నారట. తీరా చూస్తే దీపికా డిమాండ్లకు చిరాకొచ్చి మనసు మార్చుకున్నారని అంటున్నారు.

## ప్రేక్షకుల కోసం వాటిని తగ్గించారు



దగ్గుబాటి రానాకు టాలీవుడ్ ఆడియన్స్ పల్స్ అర్థమైపోయింది. నిన్న జరిగిన రానా నాయుడు 2 టీజర్ లాంచ్ ఈవెంట్ లో మాట్లాడుతూ ఫస్ట్ సీజన్ ని ప్రపంచమంతా చూసినా, తెలుగు జనాలు మాత్రం ఆదరించలేదని, అందుకే ఈసారి బూతులు తగ్గించి వయొలెన్స్ పెంచామని, ఖచ్చితంగా ఆదరణ దక్కించుకుంటుందన్న నమ్మకం వ్యక్తం చేశాడు. నిజానికి రానా నాయుడు మీద అంత క్రిటిసిజం రావడానికి కారణం బోల్డ్ కంటెంట్ ఒకటే కారణం కాదు. విక్టరీ వెంకటేష్ లాంటి సీనియర్ మోస్ట్ ఫ్యామిలీ హీరోతో డబుల్ మీనింగ్ కంటెంట్ చేయించడాన్ని మన పబ్లిక్ అంగీకరించలేకపోయారు.అందుకే సీక్వెల్ లో ద్వంద్వార్థాలు ఎక్కువగా లేకుండా చూసుకుంటామని వెంకటేష్ కూడా గతంలో పలు ప్రెస్ మీట్లలో హామీ ఇచ్చారు. నిన్న వదిలిన టీజర్ లో యాక్షన్ విజువల్స్ డామినేషన్ ఉండటం చూస్తే అది నిజమే అనిపిస్తుంది. ఈసారి వెంకీ, రానాతో పాటు అర్జున్ రామ్ పాల్ కూడా గ్యాంగ్ లో తోడయ్యాడు. వీళ్ళ ముగ్గురి మధ్య జరిగే డ్రామానే రానా నాయుడు 2. నెట్ ఫ్లిక్స్ ఈసారి పెద్ద ఎత్తున ప్రమోషన్లు చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటోంది. నిన్న ప్రసాద్ మల్టీప్లెక్స్ లో ప్రత్యేకంగా ఈవెంట్ చేయడం ద్వారా తొలి సంకేతం ఇచ్చింది. జూన్ 13 స్ట్రీమింగ్ డేట్ వచ్చే దాకా నాన్ స్టాప్ పబ్లిసిటీ చేయనుంది. సంక్రాంతికి వస్తున్నాంతో భారీ బ్లాక్ బస్టర్ అందుకున్న వెంకటేష్ ఇమేజ్ ఈసారి రానా నాయుడు 2కి బాగా ఉపయోగపడనుంది. కాకపోతే బూతులు లేవనే హామీని ట్రైలర్ తదితర ప్రమోషన్ మెటీరియల్స్ లో చూపించాల్సి ఉంటుంది. టాలీవుడ్ లో పెద్ద మార్కెట్ ఉన్న స్టార్ హీరోలు వెబ్ సిరీస్ చేయడం రానా నాయుడుతోనే మొదలయ్యింది.

## భైరవం దర్శకుడి సారీ



ఈ నెల 30 విడుదల కాబోతున్న భైరవం దర్శకుడు విజయ్ కనకమేడల ట్రోలింగ్ బారిన పడ్డారు. ఎప్పుడో దశాబ్దం క్రితం తన సోషల్ మీడియా పేజీలో మెగా హీరోలను అవమానపరిచినట్టుగా కొన్ని స్క్రీన్ షాట్లు బయటికి రావడం మెగాభిమానులకు ఆగ్రహం కలిగించింది. దీంతో బాయ్ కాట్ భైరవం అంటూ ట్రెండింగ్ మొదలుపెట్టారు. దీని వల్ల కలుగుతున్న డ్యామేజ్ పెద్దదవ్వడంతో విజయ్ కనకమేడల స్వయంగా స్పందించారు. ఎవరో హ్యాక్ చేసి ఉద్దేశపూర్వకంగా ఆ పోస్టులను పోస్ట్ చేశారని, ఇప్పుడు వాటితో తన సినిమాను చంపే ప్రయత్నం చేస్తున్నారని సుదీర్ఘమైన సందేశం విడుదల చేశారు.విజయ్ కనకమేడలకు పవన్ కళ్యాణ్ గబ్బర్ సింగ్ కు పని చేసిన అనుభవం ఉంది. సాయి ధరమ్ తేజ్ తో అన్నా అని పిలిపించుకునేంత చనువు ఉంది. తనకు సరిపడా కథ ఉంటే సినిమా చేద్దాం తీసుకురమ్మని సాయి చెప్పడం గురించి ఆయన ప్రస్తావించారు. అంతే కాదు చిరంజీవి, పవన్ కళ్యాణ్ సినిమాలు చూస్తూ పెరిగిన తాను మెగాభిమానులను దూరం చేసుకునే పనులు ఎందుకు చేస్తానని, కాకపోతే హ్యాక్ జరిగింది నా పేజీలోనే కాబట్టి ఇంకోసారి ఇలాంటివి జరగకుండా చూసుకుంటానని, ఫ్యాన్స్ ని క్షమాపణ కోరుతూ వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టే ప్రయత్నం చేశారు. దీన్ని బట్టి అర్థం చేసుకోవాల్సింది ఒకటుంది. హీరోలు దర్శకులు ఇప్పటి సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటే సరిపోదు. గతంలో తాము పెట్టిన పోస్టులు ట్వీట్లలో ఏమైనా హ్యాక్స్ జరిగాయా లేక ట్రోలింగ్ అయ్యిందాని ఎప్పటికప్పుడు చెక్ చేస్తూ ఉండాలి.

## దళపతి చేజారింది.. దగ్ లైఫ్ దొరికింది




అనుకున్నామని జరగవు అన్నీ, అనుకోలేదని ఆగవు కొన్ని అంటూ మహాకవి ఆత్రేయ ఊరికే అనలేదు. నిన్న జరిగిన దగ్ లైఫ్ ప్రెస్ మీట్ లో తనికెళ్ళ భరణి అలాంటి సంఘటన ఒకటి పంచుకున్నారు. శివ నుంచి ఆర్టిస్టుగా పేరు తెచ్చుకున్న భరణికి 1991లో దళపతి రూపంలో అవకాశం తలుపు తట్టింది. సూపర్ స్టార్ రజనీకాంత్ %-% మణిరత్నం కాంబినేషన్ అంటే ఎవరైనా ఎగిరి గంతేస్తారు. కానీ లుక్ టెస్ట్, ఆడిషన్ చేశాక వయసు సరిపోదని భావించి భరణిని వెనక్కు పంపేశారు. దీంతో ఆయన తీవ్ర నిరాశ చెందారు. మళ్ళీ అవకాశం రాకపోదాని ఎదురు చూశారు కానీ అది దశాబ్దాల పాటు కలగానే ఉండిపోయింది.కట్ చేస్తే ముప్పై సంవత్సరాల తర్వాత పొన్నియిన్ సెల్వన్ తెలుగు స్క్రిప్ట్ కు పని చేసే అవకాశం దొరికింది. ఇదే అదునుగా భావించిన తనికెళ్ళ భరణి తనకు తరువాతి సినిమాలో కనీసం ఒక్క షాట్లో కనిపించే ఛాన్స్ ఉన్నా ఇమ్మని అడిగారు. నవ్వి ఊరుకున్న మణిరత్నం సమాధానం ఇవ్వలేదు. తర్వాత దగ్ లైఫ్ లో క్యారెక్టర్ ఉందంటూ పిలుపు వచ్చింది. ఏదైనా ఒక్క సీన్ చాలనుకుంటే ఏకంగా మంచి నిడివి ఉన్న పాత్ర ఇచ్చారు. దీంతో సుదీర్ఘంగా కన్న కల ఈ విధంగా నిజమయ్యింది. దళపతి పేరు తనికెళ్ళ భరణి ప్రస్తావించలేదు కానీ రజని మణిరత్నం కాంబోలో వచ్చిన సినిమా అదొక్కటే కాబట్టి ఈజీగా గెస్ చేయొచ్చు. ఈ రకంగా దగ్ లైఫ్ చాలా ప్రత్యేకతలు మోసుకొస్తోంది. జూన్ 5 విడుదల దగ్గర ఉండటంతో ప్రమోషన్ల వేగం పెంచారు. నాయకుడు కంటే గొప్పగా వచ్చిందని కమల్ హాసన్ చెబుతున్న మాటలు అంచనాలు పెంచేస్తున్నాయి.

## నాయకుడుని మర్చిపోయేంత సీన్ ఉందా

జూన్ 5 విడుదల కాబోతున్న దగ్ లైఫ్ చూశాక నాయకుడుని మర్చిపోతారని కమల్ హాసన్ పెద్ద స్టేట్ మెంట్ ఇవ్వడం సినీ ప్రియుల్లో హాట్ టాపిక్ గా మారింది. 1987లో వచ్చిన ఈ ఆల్ టైం క్లాసిక్ గురించి ఒక పుస్తకమే రాయొచ్చు. అప్పట్లో ముంబై మాఫియాని ఏలిన వరదరాజ ముదలియార్ జీవితాన్ని ఆధారంగా చేసుకుని దానికి హాలీవుడ్ మూవీ గాడ్ ఫాదర్ తరహా స్క్రీన్ ప్లే రాసుకుని మణిరత్నం వెండితెర మీద అద్భుతం సృష్టించారు. నాయకుడు ప్రభావం ఏ స్థాయిలో ఉందంటే ఇప్పటికీ ఎందరో దర్శకులు ఆయన్ని ఫాలో అవుతుంటారు. గత ఏడాది వరుణ్ తేజ్ మట్కాలో అలాంటి సన్నివేశాలు చాలానే చూడొచ్చు. కమల్ స్వయంగా చెప్పినా సరే నాయకుడుని మర్చిపోవడం జరగని పని. కేవలం కథా కథనాల పరంగానే కాదు ఎన్నో విషయాల్లో అది మాస్టర్ పీస్ అయ్యింది. ముఖ్యంగా ఇళయరాజా పాటలు, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ని తలదన్నేలా ఇప్పుడు ఏఆర్ రెహమాన్ మేజిక్ చేయడం అసాధ్యం. ఆల్రెడీ రిలీజైన పాటలు వింటే అది అర్థమైపోతుంది. నాయకుడుకి చాలా బలమైన ఆర్టిస్టులు దొరికారు. జనకరాజ్, టిను ఆనంద్, శరణ్య, తార, వాసుదేవ రావు, ప్రదీప్ శక్తి, నాజర్, నిలల్గల్ రవి లాంటి క్యాస్టింగ్ తమ కట్టిపడేసే పెరఫార్మన్సులతో ఆడియన్స్ ని మెప్పించారు. పీసీ శ్రీరామ్ ఛాయాగ్రహణం గురించి తెలిసిందే. అప్పట్లో టైమ్స్ మ్యాగజైన్ వరల్డ్ టాప్ 100 మూవీస్ లో చోటు దక్కించుకున్న ఒకే ఇండియన్ మూవీ నాయకుడు. ఇంత లెగసి ఉన్న ఈ సినిమాని మించిపోయేలా దగ్ లైఫ్ ఉంటే సంతోషమే. 38 సంవత్సరాల తర్వాత చేతులు కలిపిన మణిరత్నం, కమల్ హాసన్ ఆ మేజిక్ రిపీట్ చేయాలనే మూవీ లవర్స్ కోరుకుంటున్నారు. త్రిష, అభిరామి హీరోయిన్లుగా నటించిన దగ్ లైఫ్ లో శింబు, అశోక్ సెల్వన్, నాజర్ ఇతర పాత్రలు పోషించారు. అప్పట్లో భాషతో సంబంధం లేకుండా నాయకుడు తమిళ, తెలుగు, హిందీ భాషల్లో ఘనవిజయం సాధించింది. మరి దగ్ లైఫ్ కూడా అలా యునానిమస్‌గా మెప్పించగలిగితే అంతకన్నా కావాల్సింది ఏముంది.





## బాలీవుడ్‌కు ఎన్ని షాకులిస్తావయ్యా?

తెలుగు దర్శకులు రామ్ గోపాల్ వర్మ, సందీప్ రెడ్డి వంగల్లో చాలా పోలికలు కనిపిస్తాయి. ఇద్దరూ టాలీవుడ్‌లో ప్రకంపనలు రేపి.. ఆ తర్వాత బాలీవుడ్‌కు వెళ్లి అక్కడ చక్రం తిప్పిన వాళ్లే. అంతే కాక తామే గొప్ప అనుకునే బాలీవుడ్ వాళ్లకు.. తమ మాటలు, చేతలతో షాకులిచ్చి 'డోంట్ కేర్' అన్నట్లు సాగిపోవడం వీరికే చెల్లింది. ప్రైమ్‌లో ఉండగా వర్మ, ప్రస్తుతం వంగ.. బాలీవుడ్ జనాలు, మీడియా తమను టార్గెట్ చేసినా కాస్తయినా తొణికింది లేదు. వర్మతో పోలిస్తే వంగ ఇంకా అగ్రెసివ్ అని చెప్పాలి. తన తొలి హిందీ చిత్రం 'కబీర్ సింగ్', నెక్స్ట్ ఫిలిం 'యానిమల్' రిలీజైనపుడు బాలీవుడ్ మీడియా, పెద్దల నుంచి ఎంతో వ్యతిరేకత ఎదుర్కొన్నాడు వంగ. తన సినిమాలను ఎంతగానో విమర్శించారు.కానీ బాక్సాఫీస్ విజయంతో సమాధానం చెబుతూనే.. తన మాటలతో కూడా వారిని గట్టిగా కౌంటర్ చేశాడు సందీప్. ముఖ్యంగా 'యానిమల్' రిలీజైనపుడు ఘాటుగా విమర్శించిన జావెద్ అక్తర్ లాంటి లెజెండ్స్.. అతను ఇచ్చిన సమాధానాలకు బిత్తరపోయే ఉంటారు. ఈ షాకులు చాలవన్నట్లు తన సినిమాలకు ఎంచుకునే కాస్టింగ్ విషయంలోనూ సందీప్.. తన మార్కు చూపిస్తూనే ఉన్నాడు. 'యానిమల్'కు పరిణీతి చోప్రా లాంటి స్టార్ కిడ్‌ను కథానాయికగా ఎంచుకుని కొన్ని రోజులు షూట్ కూడా చేశాక ఆమె సూటవ్వదని తీసేశాడు. సారా అలీఖాన్‌కు సైతం ఇదే అనుభవం ఎదురైంది. ఇప్పుడు దీపికకు అతను ఇచ్చిన షాక్ బాలీవుడ్ వాళ్లకు మింగుడుపడనిదే. బాలీవుడ్లో బాగా యాటిట్యూడ్ ఉన్న హీరోయిన్లలో దీపిక ఒకరనే పేరుంది. 'కల్కి' సినిమాకు ఆమెను కథానాయికగా ఎంచుకున్నపుడు.. ఈ చిత్రాన్ని ప్రభాస్ సినిమా నంబర్‌తో పేర్కొన్నందుకు ఆమె అసహనం వ్యక్తం చేయడం గుర్తుండే ఉంటుంది. ఈ సినిమా షూట్ టైంలోనూ దీపిక చాలా కండిషన్లు పెట్టిందని, టీం ఇబ్బంది పడిందని వార్తలు వచ్చాయి. 'కల్కి'ని ఆమె సరిగా ప్రమోట్ చేయలేదు కూడా. కానీ ఆ చిత్ర బృందం సైలెంట్‌గానే ఉంది. కానీ వంగ దగ్గర ఆమె ఆటలు సాగలేదు.



## 'ఉస్తాద్' రీమేక్ కాదా?

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్‌తో 'గబ్బర్ సింగ్' లాంటి బ్లాక్ బస్టర్ అందించిన దర్శకుడు హరీష్ శంకర్. మళ్లీ వీరి కలయికలో సినిమా అనౌన్స్ కావడానికి చాలా ఏళ్లు పట్టింది. అనేక నాటకీయ పరిణామాల తర్వాత అనౌన్స్ అయిన సినిమా సెట్స్ మీదికి వెళ్లడానికి కూడా తక్కువ సమయం ఏమీ పట్టలేదు. అలా షూట్ ఆరంభమయ్యాక మళ్లీ 'ఉస్తాద్ భగత్ సింగ్'కు బ్రేక్ పడింది.ఎట్టకేలకు జూన్‌లో ఈ సినిమా తిరిగి సెట్స్ మీదికి వెళ్లనున్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని ఈ రోజు చిత్ర బృందం కూడా ధ్రువీకరించింది. ఒక ఆసక్తికర పోస్టర్‌తో త్వరలో షూటింగ్ పున:ప్రారంభం కానున్న విషయాన్ని ప్రకటించారు. ఐతే ఈ పోస్టర్‌లో అందరినీ ఒక విషయం ఆకర్షించింది. టైటిల్ కింద 'కథ-మాటలు-దర్శకత్వం' అని హరీష్ శంకర్ పేరు వేసుకున్నాడు. ఇక్కడే అందరికీ ఆశ్చర్యం కలుగుతోంది. 'ఉస్తాద్ భగత్ సింగ్' స్ట్రెయిట్ మూవీ కాదన్నది స్పష్టం. తమిళ బ్లాక్ బస్టర్ 'తెరి' ఆధారంగా దీన్ని పునర్నిర్మిస్తున్నారు. ఈ విషయం రహస్యమేమీ కాదు. కాకపోతే హరీష్ శంకర్ రీమేక్‌ను రీమేక్‌లా తీయడు. కథ, స్క్రీన్ ప్లే, డైలాగ్స్.. ఇలా అన్నీ మారుస్తాడు. ఎంత మార్చినా కూడా కథ విషయంలో ఒరిజినల్ రైటర్‌కే క్రెడిట్ ఇవ్వాల్సి ఉంటుంది. 'గబ్బర్ సింగ్'కు ఎంత మార్పులు చేసినా కూడా కథకుడిగా ఒరిజినల్ రైటర్‌కే క్రెడిట్ ఇచ్చారు. మాటలు, మార్పులు దర్శకత్వం అని కొత్త రకం క్రెడిట్ వేసుకున్నాడు హరీష్.